RNI No. APTEL/2012/53127

TELANGANA VANI TELUGU DAILY

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక | The Voice of Telangana

Published From KARIMNAGAR, HYDERABAD, ADILABAD, NIZAMABAD, WARANGAL, KHAMMAM, NALGONDA.

సంపుటి: 16 | సంచిక : 53 | గురువారం 4. 6. 2026 | ఎడిటర్ : జెరిపోతుల సంపత్ | పేజీలు : 8 | వెల: 2.00

తెలంగాణ వాణి

విలేకరులు కావలెను

తెలంగాణ వాణి దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.

9182328292

## 132 వీక్లీ ప్రత్యేక రైళ్లు పొడిగింపు

- ప్రయాణికుల రద్దీ నియంత్రణకు రైల్వేశాఖ అధికారులు చర్యలు
- దక్షిణ కోస్తా రైల్వే విజయవాడ డివిజన్ పీఆర్వో ఓ ప్రకటన విడుదల



## పారిశ్రామికాభివృద్ధితో..యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు

- పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
- బోర్పట్ల గ్రామంలో అరబిందో సంస్థకు చెందిన రూ.వెయ్యి కోట్ల థెరానైమ్ బయోలాజికల్స్ ప్లాంట్ ను ఆయన ప్రారంభించారు
- 1,500 మందికి పైగా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు
- ఈ బయోలాజికల్ ప్లాంట్‌లో క్యాన్సర్, ఇతర ప్రాణాంతక వ్యాధుల చికిత్సలో ఉపయోగించే అత్యాధునిక బయోలాజిక్స్, జీవ రసాయన మందులను తయారు




2



## ఆ కమ్యూనిజం ఎక్కడికి పోయింది పవన్?:

**సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

- "నేను, మా నాన్న కమ్యూనిస్టులమని పదేపదే చెప్పావు
- ఏపీ, తెలంగాణ రాద్ధాంతం మీ రాజకీయ ప్రయోజనాల కోసమా? వేరేవారి కోసమా?చెప్పాలి

2



## ఆ చట్టం తెస్తే రాజీనామా చేస్తా..

- కోమటిరెడ్డికి తలసాని సవాల్
- కేసీఆర్ కల్యాణలక్ష్మికి లక్ష రూపాయలు ఇస్తే రేవంత్ రెడ్డి దానితోపాటు తులం బంగారం కూడా ఇస్తామని
- ఫించన్లు పెంచుదతామని, ఆడబిడ్డలకు సైతం నెలకు రూ.2వేలు ఇస్తామని
- ప్రభుత్వం కాంట్రాక్టర్లను బెదిరించేందుకు హైడ్రా

# తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

## సీఎం రేవంత్ రెడ్డితో సౌత్ ఆఫ్రికా వైస్ ప్రెసిడెంట్ భేటీ

తెలంగాణ-దక్షిణాఫ్రికా మధ్య వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు పడ్డాయి. అధికారిక పర్యటనలో భాగంగా హైదరాబాద్ వచ్చిన దక్షిణాఫ్రికా ఉపాధ్యక్షుడు పాలస్ మషటైల్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి బృందం బుధవారం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమైంది. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలను మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు ఇరు పక్షాలు తీసుకోవాల్సిన చర్యలపై చర్చ జరిగింది. తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపే దక్షిణాఫ్రికా పారిశ్రామికవేత్తలకు అవసరమైన తోడ్పాటును అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మంత్రులు శ్రీధర్ బాబు, దామోదర రాజనరసింహ, సీఎస్ రామకృష్ణా రావు, పాల్గొన్నారు.

హైదరాబాద్ తెలంగాణ వాణి)

**మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశం**





## భారతీయులను శాశ్వతంగా దూరం చేసే కుట్ర

- హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ
- ఈ ప్రక్రియ దేశంలో కేవలం భయాందోళనలు,

## రేపు తెలంగాణలో వర్షాలు..



- ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం
- గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం
- యాదాద్రి భువనగిరి జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ

## రేపట్నుంచి అమల్లోకి సవరించిన భూముల మార్కెట్ విలువలు

- రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
- మార్కెట్ పరిస్థితుల మేరకు కొత్త విలువలు
- ప్రాంతాలవారీగా మార్కెట్ ధరలు, రిజిస్ట్రేషన్లు
- "భూలావాదేవీల్లో సమస్య పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా పునఃపరిశీలన చేశాం.
- 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో మార్కెట్ విలువలపై సమీక్ష జరిపాం.



హైదరాబాద్: తెలంగాణలో సవరించిన భూముల మార్కెట్ విలువలు రేపటి నుంచి అమల్లోకి వస్తాయని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. భూముల విలువల సవరణ శాస్త్రీయంగా, హేతుబద్ధంగా చేపట్టామన్నారు. క్షేత్రస్థాయి అధ్యయనం, మార్కెట్ పరిస్థితుల మేరకు కొత్త విలువలు ఉన్నాయన్నారు. నిపుణుల సూచనలు, అధికారుల సలహాలతో నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ప్రాంతాలవారీగా మార్కెట్ ధరలు, రిజిస్ట్రేషన్లు పరిశీలించామన్నారు.

హైదరాబాద్ తెలంగాణ వాణి)

## వాట్సప్ కాల్స్ రికార్డ్ అవాస్తవం..

- సోషల్‌మీడియా పోస్ట్‌పై సజ్జనర్
- ఇటువంటి ఫేక్ వార్తలను నమ్మొద్దని, ఎవరికీ షేర్ చేయొద్దని
- రేపటి నుంచి వాట్సప్, ఫోన్ కాల్ నియమాలు అమల్లోకి
- ఇలాంటి సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ..

## కర్ణాటక కొత్త ముఖ్యమంత్రిగా డీకే ప్రమాణస్వీకారం

- లోక్‌భవన్‌లోని గ్లాస్‌హౌస్‌లో ఈ కార్యక్రమం
- రాజ్యాంగం మినీబుక్‌ను చేతబట్టి డీకే ప్రమాణస్వీకారం
- జి. పరమేశ్వర ఉపముఖ్యమంత్రిగా, మరో 12 మంది మంత్రులుగా ప్రమాణం

కర్ణాటక నూతన ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ ప్రమాణస్వీకారం చేశారు. గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్ ఆయనతో ప్రమాణం చేయించారు. బుధవారం లోక్‌భవన్‌లోని గ్లాస్‌హౌస్‌లో ఈ కార్యక్రమం జరిగింది. ఈ వేడుకకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనాయకుడు రాహుల్ గాంధీ, కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, తెలంగాణ, కేరళ, హిమాచల్ ప్రదేశ్ సీఎంలు రేవంత్ రెడ్డి, వీడీ సతీశన్, సుఖ్వీందర్ సింగ్ సుఖు, ఇతర ఏఐసీసీ నేతలు హాజరయ్యారు. రాజ్యాంగం మినీబుక్‌ను చేతబట్టి డీకే ప్రమాణస్వీకారం చేశారు.



## హోటల్‌లో భారీ అగ్నిప్రమాదం..

- 21 మంది మృతి
- మాలవీయ నగర్‌లోని ఫ్లరిష్ స్టే బ్రెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్ హోటల్‌లో మంటలు
- ప్రధాని మోదీ దిగ్భ్రాంతి..

## టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవితతో బ్రిటీష్ డిప్యూటీ హైకమిషనర్ భేటీ

తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) చీఫ్ కల్వకుంట్ల కవితతో బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్ ఓవెన్ భేటీ అయ్యారు. బంజారాహిల్స్ లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో హైదరాబాద్ బ్రిటిష్ హై కమిషన్ పొలిటికల్ అండ్ ఎకనామిక్ అడ్వైజర్ నళిని రఘురామన్‌తో కలిసి డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్ ఓవెన్ మర్యాద పూర్వకంగా కవితను కలిశారు. ఈ మేరకు కవిత ఆయనను శాలువాతో సత్కరించారు. కాసేపు వారితో కీలక చర్చలు జరిపారు. భారత్-యునైటెడ్ కింగ్ డమ్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలు, ఇతర అంశాలపై చర్చించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. సమావేశంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ఆ భూమి వాళ్లదే

- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- తెలంగాణలో ఇంకా ప్రాంతీయ నినాదం
- దేశ సమగ్రత దెబ్బతీసే విధంగా ఎవరి వ్యవహరించకూడదని
- ఏపీ రాజకీయాల్లో కుల దూషణలు ఎక్కువ
- పొట్టి శ్రీరాముల ప్రాణత్యాగంతోనే బాషాప్రయుక్త రాష్ట్రాల ఉద్యమాలు

## ఇంటికొస్తే బిర్యానీ పెడతాం కానీ.. పెత్తనం చేస్తానంటే ఊరుకోం..

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



తెలంగాణపై ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు దేశభక్తి, పోరాటాల గురించి మేం పవన్ కల్యాణ్ దగ్గర నేర్చుకోవాల్సిన అవసరం లేదని తెలిపారు. తెలంగాణ ఓజీ కేసీఆర్ అని స్పష్టం చేశారు.
హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఉదయం నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియా అడిగిన ప్రశ్నకు కేటీఆర్ సమాధానమిచ్చారు. దేశంలో ఎవరైనా ఎక్కడైనా పార్టీ పెట్టుకోవచ్చని తెలిపారు. జనసేన కొత్తగా తెలంగాణ పోటీ చేసేది ఏముందని అన్నారు. 2023 ఎన్నికల్లో బీజేపీతో కలిసి తెలంగాణలో పవన్ పోటీ చేశారని గుర్తుచేశారు. పవన్ కల్యాణ్‌ను ఎవరూ అడ్డుకోలేదు.. ప్రజలే అడ్డుకున్నారని ఆయన స్పష్టం చేశారు.

హైదరాబాద్ తెలంగాణ వాణి)



## సుప్రీంకోర్టు జడ్జీల బాధ్యతల స్వీకారం

సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా నియమితులైన జస్టిస్ శీల్‌నాగు, జస్టిస్ శ్రీచంద్రశేఖర్, జస్టిస్ సంజీవ్ సచ్‌దేవ, జస్టిస్ అరుణ్‌పల్లి, సీనియర్ న్యాయవాది వి.ఎస్.మోహనలు

## ఘనంగా మాజీ మినిస్టర్ హరీష్ రావు జన్మదిన వేడుకలు





**టేకులపల్లి, జూన్ 3 (తెలంగాణ వాణి)**
బుధవారం మాజీ మినిస్టర్ హరీష్ రావు పుట్టినరోజు సందర్భంగా ముత్యాలంపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో టేకులపల్లి మాజీ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వరప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో రోగులకి. పాలు పండ్లు డబల్ రొట్టె పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల ప్రధాన కార్యదర్శి బోడ బాలు నాయక్, పిఎసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్ రావు, జాలాది అప్పారావు బానోత్ కిసాన్ నాయక్, లక్పతి, కుమ్మరి కిరణ్ కుమార్, లాలు నాయక్, బానోత్ నరేష్, ధర్మవతి శివకృష్ణ, తావూరియా నాయక్, బాలాజీ, మాలోత్ సురేందర్,మాజీ మహిళా మండల అధ్యక్షురాలు ఆమెడా రేణుక, నాగభూషణం, మాజీ కోఆప్షన్ సభ్యులు మూలాన సాహెబ్ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**-లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి**




**మంచిర్యాల,జూన్ 03 (తెలంగాణ వాణి):**
గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (ఆర్‌సెటీఐ) మంచిర్యాల శాఖ ఆధ్వర్యంలో జూట్ బ్యాగుల తయారీపై అందిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి అన్నారు. బుధవారం ఆర్‌సెటీఐ మంచిర్యాల లో ఏర్పాటు చేసిన 14 రోజుల శిక్షణ కార్యక్రమానికి జిల్లా వయోజన విద్యా కార్యక్రమ అధికారి శ్రీనివాస్, ఆర్‌సెటీఐ సంచాలకులు ఆశిష్ వార్లే, కార్మల్ పాఠశాల ప్రిన్సిపల్ సారూప్య లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జూట్ ఉత్పత్తుల రంగంలో ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు విస్తృతంగా ఉన్నాయని, ఆర్‌సెటీఐ ప్రత్యేక శిక్షకుల ద్వారా జూట్ బ్యాగుల తయారీకి సంబంధించిన సాంకేతిక అంశాలు, నాణ్యత ప్రమాణాలు, ముడి పదార్థాల ఎంపిక, ఉత్పత్తి ప్రక్రియ తదితర అంశాలపై శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ఉత్పత్తుల మార్కెటింగ్ అవకాశాలు, మార్కెటింగ్ టెక్నిక్స్, వ్యాపార నిర్వహణ, వ్యక్తిత్వ వికాసం, ఇతర నైపుణ్యాభివృద్ధి అంశాలపై కూడా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ పూర్తైన అనంతరం స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకోవాలనుకునే అభ్యర్థులకు అవసరమైన మార్గదర్శకత్వం అందించడంతో పాటు, అర్హులైన వారికి బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాలు కల్పించి ఆర్థిక అభివృద్ధికి సహకరించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతలేని విత్తనాలు, పురుగుమందులు అమ్ముతున్న దుకాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలి

**సేవాలాల్ సేన రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ధరావత్ కృష్ణా నాయక్**



**టేకులపల్లి,జూన్ 3 (తెలంగాణ వాణి)**
మండల పరిధిలో నాణ్యతలేని విత్తనాలు,నకిలీ పురుగుమందులు అమ్ముతూ అమాయక రైతులను మోసం చేస్తున్న వ్యాపారులపై ప్రభుత్వం,వ్యవసాయ శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని సేవాలాల్ సేన రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ధరావత్ కృష్ణా నాయక్ తీవ్ర హెచ్చరిక చేశారు. బుధవారం టేకులపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రభుత్వాలు ప్రతి వేదికపై'రైతే రాజు'అని గొప్పలు చెబుతున్నప్పటికీ,క్షేత్రస్థాయిలో మాత్రం నకిలీ విత్తనాలు,కల్తీ మందుల వల్ల రైతులు ప్రతి ఏటా తీవ్రంగా నష్టపోతూ అప్పులపాలు అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.దేశానికి అన్నం పెట్టే రైతును మోసం చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని,రైతు బతికితేనే దేశం బాగుంటుందని ఆయన పేర్కొన్నారు.రైతులను ముంచే నకిలీ వ్యాపారులపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేసి,వారి దుకాణాల లైసెన్సులను రద్దు చేయాలి.మండల పరిధిలోని విత్తనాలు,ఎరువుల దుకాణాలను వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం తనిఖీలు చేస్తూ నాణ్యత ప్రమాణాలను పరిశీలించాలి.దుకాణాల్లో నాణ్యతలేని గింజలు లేదా మందులు విక్రయించినట్లు తేలితే,రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.అదేవిధంగా,రైతులు కూడా విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో పూర్తిగా పరిశీలించి,నాణ్యత కలిగిన వాటినే కొనుగోలు చేయాలని మరియు తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు సురేష్ నాయక్,ప్రధాన కార్యదర్శి వెంకటేష్ నాయక్,భారతీయ గోర్ బంజారా పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్ నాయక్,నాయకులు నరేష్ నాయక్, కిషన్ నాయక్, హథీరామ్ నాయక్,రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా మహిళ సమాఖ్య పెట్రోల్ బంక్ నిర్మాణానికి శంకుస్థాపన

- **వరంగల్ ఎంపి డాక్టర్**
- **కడియం కావ్య, ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు**

**హనుమకొండ జూన్ 3 (తెలంగాణ వాణి స్టాఫ్ రిపోర్టర్)**
హనుమకొండ జిల్లా మడికొండలోని మహిళా ప్రాంగణంలో డీఆర్‌డీఏ, సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ (సెర్ప్) ఆధ్వర్యంలో మహిళా సంఘాల సాధికారతకు తోడ్పాటుగా 1 కోటి 50 లక్షల తో నిర్మించనున్న జిల్లా మహిళ సమాఖ్య పెట్రోల్ బంక్ నిర్మాణానికి స్థానిక వర్ధన్నపేట శాసన సభ్యులు కె.ఆర్ నాగరాజు తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ మహిళల ఆర్థిక సాధికారతే సమాజ అభివృద్ధికి బలమైన పునాదన్నారు. మహిళల అభ్యున్నతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల ద్వారా మహిళలను లబ్ధిదారులుగా మాత్రమే కాకుండా యజమానులుగా, స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకునే స్థాయికి తీసుకెళ్తోందన్నారు. మహిళలకు అవకాశం కల్పిస్తే వారు ఏ రంగంలోనైనా అద్భుత విజయాలు సాధించగలరని, ఇంటిని చక్కదిద్దే మహిళకు అవకాశం ఇస్తే వ్యాపారం, పరిశ్రమ,



వ్యవసాయం, సేవా రంగం ఇలా అన్ని రంగాల్లోనూ తన ప్రతిభను చాటగలరని పేర్కొన్నారు. అదే విధంగా నేడు మడికొండలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సంతోషకరమని, ఇకపై “మడికొండలో మహిళలు నిర్వహిస్తున్న పెట్రోల్ బంక్ ఉంది” అని గర్వంగా చెప్పుకునే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. మహిళా సంఘాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ఐకేపీ కార్యక్రమాలు, సోలార్ రంగం వంటి అనేక రంగాల్లో మహిళలు విజయవంతంగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు. ముఖ్యంగా మహిళలను నాయకత్వ స్థానాల్లో నిలబెట్టే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకంగా మహిళలను ప్రోత్సహిస్తోందని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళల ఆర్థిక స్వావలంబన కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని, మహిళా సంఘాలను మరింత బలోపేతం చేసి ఆదాయ వనరులు పెంచే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్మించబడనున్న ఈ పెట్రోల్ బంక్ మహిళలకు స్థిరమైన ఆదాయాన్ని అందించడమే కాకుండా, మరెంతో మందికి ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. మహిళలు కుటుంబానికి, సమాజానికి వెన్నెముకలాంటివారని, వారు ఆరోగ్యంగా, బలంగా ఉంటేనే కుటుంబాలు సంతోషంగా ఉంటాయని అన్నారు. అందుకే మహిళలు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. మహిళల సంక్షేమం, సాధికారత కోసం తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇస్తూ, మహిళలు అన్ని రంగాల్లో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, శ్రీనివాస్, బిపిసిఎల్ ఎండి సుధీర్, ముఖ్య నాయకులు, ఐకేపీ రీజినల్ కోఆర్డినేటర్లు, సీసీలు మరియు స్వయం సహాయక సంఘాల మహిళా ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

# టీఎన్జీవో ఆధ్వర్యంలో పలువురు అధికారులకు ఘన సన్మానం

**మంచిర్యాల,జూన్ 03 (తెలంగాణ వాణి):**
మంచిర్యాల ఇరిగేషన్ శాఖ లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన పి ప్రభాకర్ ను బుధవారం టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా జిల్లా బీసీ సంక్షేమ అధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన క్రాంతి కిరణ్ ను సైతం మర్యాదపుర్వకంగా కలిసి, శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం ఎక్సైజ్ శాఖలో సీనియర్ అసిస్టెంట్ నుండి పదోన్నతిపై సూపరింటెండెంట్ గా పదోన్నతి పొందిన తిరుపతి ని టీఎన్జీవో ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన అధికారులు మాట్లాడుతూ, జిల్లా అభివృద్ధిలో టీఎన్జీవో ఉద్యోగులు భాగస్వాములు కావాలని కోరారు. ఈ సందర్భంగా టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా కార్యదర్శి బొడ్డు శ్రావణ్ కుమార్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపురావు, ఉపాధ్యక్షులు తిరుపతి, రామ్ కుమార్, సంయుక్త కార్యదర్శి సునీత, మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల



గోపాల్, ఆర్గనైజింగ్ కార్యదర్శి మోసిన్, జిల్లా కార్యవర్గ సభ్యులు యూసఫ్, చంద్రశేఖర్ రెడ్డి లు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యానికి ఐదు దుక్కి ఆవులు బలి

**బాధిత గిరిజన రైతులకు తక్షణమే పరిహారం చెల్లించాలి**

**టేకులపల్లి,జూన్ 3 (తెలంగాణ వాణి)**
టేకులపల్లి మండలం మద్రాస్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని కొండగలబోడు గ్రామంలో బుధవారం ఉదయం విద్యుత్ శాఖ అధికారుల తీవ్ర నిర్లక్ష్యం కారణంగా ఐదు మూగజీవాలు విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాయి.ఇటీవల వీచిన భారీ గాలి దుమారానికి మద్రాస్ తండాకు చెందిన వట్టం వీరయ్య అనే రైతు పొలంలో విద్యుత్ స్తంభం వంగిపోయి,లైవ్ విద్యుత్ తీగలు నేలపై పడి ఉన్నాయి.ఉదయం ఎప్పటిలాగే మేతకు వెళ్లిన పశువులు ఆ తీగలను తాకడంతో తీవ్ర విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే విగతజీవులుగా మారాయి.గాలివానలు వచ్చినప్పుడు క్షేత్రస్థాయిలో లైన్లను పరిశీలించకుండా విద్యుత్ సరఫరా పునరుద్ధరించడం అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ట అని స్థానికులు మండిపడుతున్నారు.ఈ ఘోర ప్రమాదంలో కొండగలబోడు గ్రామానికి చెందిన పేద గిరిజన రైతులు జర్పుల భాస్కర్(ఒక ఆవు),జర్పుల రవి(ఒక ఆవు),కేలోత్ వీరన్న(ఒక ఆవు),భూక్య



బాలాజీ(ఒక ఆవు),భూక్య భద్రు(ఒక ఆవు)తమ జీవనాధారమైన పశువులను కోల్పోయి కన్నీరుమున్నీరవుతున్నారు.రాబోయే సాగు సీజన్ కోసం ఎంతో నమ్మకంతో సాకుతున్న దుక్కి ఆవులు కావడం,వ్యవసాయ పనులు ప్రారంభమయ్యే తరుణంలో చేతికొచ్చిన పశువులు చనిపోవడంతో తాము ఎలా కోలుకోవాలో తెలియక రైతులు లబోదిబోమంటున్నారు.ప్రభుత్వం పశువుల కోసం ఇన్సూరెన్స్(బీమా)సౌకర్యం కల్పిస్తున్నప్పటికీ,క్షేత్రస్థాయిలో పశుసంవర్ధక శాఖ మరియు విద్యుత్ శాఖ అధికారులు రైతులకు దానిపై సరైన అవగాహన కల్పించకపోవడం దారుణం.”పశువులకు ఇన్సూరెన్స్ ఇలా ఉంటుంది...ప్రమాదాలు జరిగినప్పుడు ఇలా క్లెయిమ్ చేసుకోవాలి”అని రైతులకు ముందే చెప్పి, వారికి బీమా చేయించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.అధికారులు తమ బాధ్యతను విస్మరించి,ప్రమాదం జరిగాక చేతులు దులుపుకోవడం సరికాదని గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఘటనపై సమాచారం అందిన వెంటనే స్థానిక పశు వైద్యాధికారి సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు.మృతి చెందిన ఐదు ఆవుల శరీరాలకు క్షుణ్ణంగా పంచనామా నిర్వహించి,వైద్య పరీక్షలు పూర్తి చేశారు.ఈ మరణాలపై పూర్తి నివేదికను,పంచనామా పత్రాలను ఉన్నతాధికారులకు సబ్మిట్ చేయనట్లు ఆయన తెలిపారు.సంఘటన స్థలానికి టేకులపల్లి ఎస్సై రాజేందర్,కోరం సురేందర్ పరిశీలించారు.

## సుభాష్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ‘బడిబాట’ కార్యక్రమం

**ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య**

**కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్**

**కరీంనగర్ టౌన్:జూన్ 03 (తెలంగాణ వాణి)**
ప్రభుత్వ ఆదేశాల మేరకు ‘బడిబాట’ కార్యక్రమంలో భాగంగా సుభాష్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో వార్డు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 26వ డివిజన్ కార్పొరేటర్, కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడు తూ, “ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతోం ది.అత్యంత అర్హత కలిగిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉన్నారు. ప్రభుత్వ పాఠశాలల పట్ల ఎలాంటి అపోహలు పెట్టు కోవద్దు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచిత స్టూడెంట్ కిట్లు,ఉచిత యూనిఫామ్‌లు,అల్పా హారం,మధ్యాహ్న భోజనం,ఉచిత టెక్స్ట్‌బుక్స్, నోట్ బుక్స్ అందజేస్తున్నాం. కావున తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలి” అని పిలుపునిచ్చారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో ‘బడిబాట’ప్రతిజ్ఞ చేయించారు.ఈ బడిబాట కార్యక్రమం ద్వారా విద్యార్థుల నమోదు ను పెంచడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




విజన్‌లో భాగంగా ఈ ఏడాది చివరి నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 100 కొత్త పబ్లిక్ స్కూళ్లు ఏర్పాటు చేయనున్నారు.ఈ కార్యక్రమంలో 25వ డివిజన్ కార్పొరేటర్ గంట శ్రీనివాస్ ప్రధానోపాధ్యాయులు రవీందర్,ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ కృష్ణమా చారి డివిజన్‌లోని ఆర్పీలు, అంగన్‌వాడీ టీచర్లు,మహిళా సంఘం నాయకులు,పేరెంట్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామికాభివృద్ధితో..యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు

పారిశ్రామికాభివృద్ధితోనే స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం బోర్పట్ల గ్రామంలో అరబిందో సంస్థకు చెందిన రూ.వెయ్యి కోట్ల థెరానైమ్ బయోలాజికల్స్ ప్లాంట్ ను ఆయన ప్రారంభించారు. మంత్రి దామోదర రాజనరసింహ, టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి అరబిందో చైర్మన్ నిత్యానందరెడ్డిలు హాజరయ్యారు. తెలంగాణను గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్‌గా మార్చే దిశగా మరో కీలక అడుగు పడిందని, ఈ సందర్భంగా శ్రీధర్ బాబు అన్నారు. థెరానైమ్ బయోలాజిక్స్ తయారీ కేంద్రం ప్రారంభంతో స్థానికులకు ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి లభిస్తుందన్నారు. ఈ భారీ ప్లాంట్ ఏర్పాటు ద్వారా స్థానిక ప్రాంతానికి చెందిన 1,500 మందికి పైగా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని మంత్రి తెలిపారు. ఈ బయోలాజికల్ ప్లాంట్‌లో క్యాన్సర్, ఇతర ప్రాణాంతక వ్యాధుల చికిత్సలో ఉపయోగించే అత్యాధునిక బయోలాజిక్స్, జీవ రసాయన మందులను తయారు చేయనున్నారు. ఇక్కడ ఉత్పత్తి అయ్యే నాణ్యమైన ఔషధాలను అమెరికా సహా పలు అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతి చేయనున్నారు. “మేడ్ ఇన్ తెలంగాణ” బ్రాండ్ ప్రతిష్టను ఇది ప్రపంచవ్యాప్తంగా మరింత పెంచుతుందని మంత్రి శ్రీధర్ బాబు ఆశాభావం వ్యక్తం చేశారు. థెరానైమ్ సంస్థ




గ్లోబల్ ఫార్మా దిగ్గజం ఎంఎస్ డీ సింగపూర్ విభాగంతో కుదుర్చుకున్న మాస్టర్ సర్వీస్ అగ్రిమెంట్ (ఎంఎస్ఏ) లో భాగంగా ఈ కాంట్రాక్ట్ బయో-మాన్యుఫ్యాక్చరింగ్ ప్లాంట్‌ను నిర్మించింది. ఈ ఫెసిలిటీలో అత్యాధునిక మేమాలియన్ సెల్ కల్చర్ బయోరియాక్టర్లతో పాటు, ఏడాదికి సుమారు 2.5 నుంచి 3 కోట్ల (25-30 మిలియన్) వయల్స్ ఉత్పత్తి చేయగల సామర్థ్యం ఉన్న ఐసోలేటర్ లైన్లను ఏర్పాటు చేశారు. తెలంగాణలో పారిశ్రామిక రంగాన్ని బలోపేతం చేయడమే కాకుండా, స్థానికులకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఫార్మా రంగ పెట్టుబడులకు తెలంగాణ ఎల్లప్పుడూ మొదటి ప్రాధాన్యతగా నిలుస్తుందని శ్రీధర్ బాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, ఉన్నతాధికారులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## నిజమైన వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్లు ఇవ్వాలి

**జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల రాజశేఖర్**

**రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి విన్నపం**

**హైదరాబాద్: జూన్ 03 (తెలంగాణ వాణి)**
రాష్ట్రంలో నిజమైన వర్కింగ్ జర్నలిస్టు లకు అక్రిడేషన్లు ఇవ్వాలని జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల రాజశేఖర్ రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డినీ కోరారు. ఇటీవల నిర్వహించిన జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రథమ సదస్సులో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన సందర్భంగా బుధవా రం హైదరాబాదులోని మంత్రుల నివాసంలో రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తీసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్రంలో చిన్న, మధ్యతరహా పెద్ద పేపర్లో పనిచేస్తున్న విలేకరులపై తేడా చూపకుం డా నిజమైన వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్లు ఇవ్వాలని మంత్రికి విన్నవించారు. అదేవిధంగా జర్నలిస్టులు కాకుండా ఇటువంటి అర్హత లేని వారిని గుర్తించి అక్రిడేష న్లు రద్దు చేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.ఈనెల 15 వరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో అక్రిడేషన్లు జారీ చేసి బస్సు పాసులు వచ్చే విధంగా అన్ని జిల్లాల కలెక్టర్లు డిపిఆర్ఓలకు ఆదేశించాలని మంత్రిని కోరారు.

### ఆ చట్టం తెస్తే రాజీనామా చేస్తా..

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కౌంటర్ ఇచ్చారు. పవన్ కల్యాణ్ ఏదో మాట్లాడితే ఆంధ్రా వాళ్లకు ఎవరికి ఒక్క కాంట్రాక్టు కూడా ఇవ్వయు అని కోటమిరెడ్డి వెంకట్ రెడ్డి స్టేట్ మెంట్ ఇచ్చారని అన్నారు. ఒకవేళ కోమటిరెడ్డి ముఖ్యమంత్రిని ఒప్పించి చట్టం తెస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నానని తలసాని సవాల్ చేశారు. కేసీఆర్ కల్యాణలక్ష్మికి లక్ష రూపాయలు ఇస్తే రేవంత్ రెడ్డి దానితోపాటు తులం బంగారం కూడా ఇస్తామని హామీ ఇచ్చాడన్నారు. కానీ ఇప్పటి వరకు ఇవ్వలేదని చెప్పారు. ఫించన్లు పెంచుడతామని, ఆడబిడ్డలకు సైతం నెలకు రూ. 2వేలు ఇస్తామని చెప్పాడన్నారు. కానీ ఇప్పటి వరకు ఎలాంటి హామీలు నెరవేర్చలేదని విమర్శించారు. కేసీఆర్ అప్పులు చేశారని విమర్శిస్తున్నారని, అప్పులు చేసినా సెక్రటరేట్, కాళేశ్వరంతో పాటు చాలా ప్రాజెక్టులు కట్టారని వ్యాఖ్యానించారు. మరి రేవంత్ రెడ్డి అప్పులు చేసి ఏం కట్టాడని ప్రశ్నించారు. రేవంత్ ప్రభుత్వం కాంట్రాక్టర్లను బెదిరించేందుకు హైడ్రాను తీసుకువచ్చిందని ఆరోపించారు.

## ఆయిల్ పామ్ పంటతో రైతులకు రెట్టింపు ఆదాయం : ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

### ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన సదస్సు



**పెద్దపల్లి: జూన్, 3 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం ఈసాలతక్కలపల్లి గ్రామంలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణం పెంపుపై అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేక చొరవతో తక్కలపల్లి గ్రామంలో ఆయిల్‌పామ్ సాగుపై ఆసక్తి ఉన్న రైతులకు తొలి విడతగా బోరుబావుల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఉద్యానవన శాఖ, వ్యవసాయ శాఖ, భూగర్భ -జలాల శాఖ తిరుమల ఆయిల్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, ఆయిల్‌పామ్ సాగు లక్ష్యాలను నిర్ణీత గడువులోపు పూర్తి చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని అధికారులను ఆదేశించారు. రానున్న రోజుల్లో ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ కూడా అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ప్రస్తుతం మార్కెట్లో ఆయిల్‌పామ్ గెలల ధర టన్నుకు రూ.23,852గా ఉందని, 2022లో ఆయిల్‌పామ్ సాగు ప్రారంభించిన రైతులకు ఇప్పటికే దిగుబడులు వస్తున్నాయని పేర్కొన్నారు. జిల్లా ఉద్యానవన శాఖ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ, ఆయిల్‌పామ్ సాగు చేసే రైతులకు మొక్కలు, డ్రిప్ పరికరాలపై 90 శాతం, 80 శాతం, 70 శాతం వరకు సబ్సిడీలు అందిస్తున్నట్లు తెలిపారు. ఆయిల్‌పామ్ సాగు చేయాలనుకునే రైతులకు ఉద్యానవన శాఖ తరఫున అన్ని విధాలా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గడ్డం తిరుపతి, భూగర్భ జలాల శాఖ అధికారులు లావణ్య, సుజాత, మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్, సర్పంచ్ బండి శ్రీనివాస్, ఉపసర్పంచ్ వడ్నాల జ్యోతి, మాజీ సర్పంచ్ ముక్కెర శ్రీనివాస్, ఏర్రం స్వామి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## టియుజెఎస్‌సి ఆధ్వర్యంలో నూతన కమిటీలు ఎన్నిక



**రాజపేట జూన్: 03(తెలంగాణ వాణి విలేఖరి)**

టి యు జె ఎస్ సి రాజపేట మండలం మహాసభకు ముఖ్య అతిథిగా మహిళా అధ్యక్షురాలు తమ్మల శోభారాణి జిల్లా అధ్యక్షులు గాజుల యాదగిరి ఆర్గనైజింగ్ సెక్రెటరీ సత్య విజయలు పాల్గొన్నారు. తమ్మల శోభారాణి మాట్లాడుతూ ప్రభుత్వం వేసిన ఉద్యమకారుల కమిటీ ఉద్యమ సంఘాల మహిళలు విద్యార్థులు ఆర్టీసీ సింగరేణి ఉద్యోగులు కమిటీ లోనికి తీసుకొని కేవలం 1969 లో 369 మంది అమరులు 2001 నుండి 1200 మంది సుమారుగా వికలాంగులు జైలుకు పోయినారు. మొత్తం 4000 మందికి పైన ఉన్నారు. ఎఫైర్ ఉన్నవారు వీరినే కాకుండా పేపర్ కటింగ్ లు ఫోటోలు, రిలే నిరాహార దీక్షలు బతుకమ్మ ప్రోగ్రాములు రైలు రోకో రాస్తా రోకోలు, చేసినవారు సుమారుగా 70000 మంది ఉద్యమకారులు ఉన్నారని వారందరికీ ప్రభుత్వం ఇచ్చే సదుపాయాలన్నీ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నూతన కమిటీ ఎన్నిక టి యు జె ఎస్ సి ఆధ్వర్యంలో రాజపేట మండల అధ్యక్షునిగా ఠాకూర్ ప్రమోద్ సింగ్, ప్రధాన కార్యదర్శిగా మారోజు కుమారస్వామి రామిండ్ల నరేందర్ చింతల దాసు కార్యదర్శిగా ఎడ్లసత్తిరెడ్డి కోశాధికారి బిల్ల శ్రీనివాసులు ఎన్నికైనారు. నూతనంగా మహిళా కమిటీ కూడా ఎన్నుకున్నారు. అందులో అధ్యక్షురాలుగా ఎడ్ల బాలలక్ష్మి ఉపాధ్యక్షు రాలుగా ఆడెపు రమాదేవి ప్రధాన కార్యదర్శిగా పెంట రజిత భాయి కార్యదర్శిగా అంకిరెడ్డి వినోద కోశాధికారిగా బోళ్ళవాని కమిటీలను నూతనంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కాయితిబాల్రెడ్డి కొన్ని శివశంకర్ పెంట సత్యనారాయణ నాగిర్తి రాజిరెడ్డి వేముల గోపి కర్రే చంద్రమౌళి చేర్యాల సుగుణ రాముడి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## కల్వకుర్తి- కోదాడ హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం





**డిండి జూన్ 3( తెలంగాణ వాణి ప్రతినిధి )**

డిండి మండల పరిధిలోని ఎర్రగుంటపల్లి గ్రామ శివారులో తెల్లవారుజామున సుమారు నాలుగు గంటల సమయంలో కల్వకుర్తి--కోదాడ హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఫిర్యాదుదారు చిట్టికొండ పద్మ భర్త చిట్టికొండ ఎల్లయ్య, కోడేరు గ్రామం మండలం, నాగర్‌కర్నూల్ జిల్లా ఇచ్చిన ఫిర్యాదు మేరకు, ఆమె భర్త చిట్టికొండ ఎల్లయ్య తండ్రి దశరథ (35), కుమారుడు మల్లేష్ మరియు ఇతరులతో కలిసి టీజీ 06ఱ3043 నంబరు గల డీసీఎం వాహనంలో గొర్రెలను తరలిస్తూ ప్రయాణిస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు తెలియజేసినారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, ఏపీ 29ఎ3666 నంబరు గల డీసీఎం వాహనం వెనుక టైరు పంచర్ కావడంతో హైవేపై నిలిపి ఉంచి పంచర్ మరమ్మత్తు పనులు చేస్తున్నారు. ఆ పనులకు వెలుతురు కల్పించేందుకు ఏపీ 10ఔ9197 నంబరు గల మరో డీసీఎం వాహనాన్ని కూడా వెనుక భాగంలో నిలిపి ఉంచినట్లు తెలిసింది. ఈ రెండు వాహనాలలో కూడా మేకలు, గొర్రెల లోడు ఉన్నది. ఇదే సమయంలో టీజీ 06ఱ3043 నంబరు గల డీసీఎం వాహనం అక్కడికి చేరుకుని ప్రమాదానికి గురైనట్లు ప్రాథమిక విచారణలో తెలిసింది. ఈ ప్రమాదంలో చిట్టికొండ ఎల్లయ్య తండ్రి దశరథ, వయస్సు 35 సంవత్సరాలు, కోడేరు గ్రామం,మండలం, నాగర్‌కర్నూల్ జిల్లా అక్కడికక్కడే మృతి చెందాడు. అదేవిధంగా ప్రమాదంలో సుమారు 200 మేకలు మరియు గొర్రెలు మృతి చెందినట్లు గుర్తించబడింది. మరికొన్ని మేకలు, గొర్రెలు గాయపడినట్లు తెలిసింది. చిట్టికొండ పద్మ మరియు ఆమె కుమారుడు మల్లేష్ గాయపడినారు. సమాచారం అందుకున్న వెంటనే డిండి పోలీస్ స్టేషన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, మృతి చెందిన మేకలు మరియు గొర్రెలకు వెటర్నరీ వైద్యులచే పోస్టుమార్టం నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ ఘటనపై డిండి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినారు. ప్రమాదానికి గల పూర్తి కారణాలు, సంబంధిత వాహనాల పాత్ర మరియు ఇతర అంశాలపై విచారణ కొనసాగుతోంది. స్టేషన్ హౌస్ ఆఫీసర్ సిహెచ్ బాలకృష్ణ తెలిపారు.

## గ్రామసభలు, వార్డు సభల ద్వారా ప్రభుత్వ సందేశం ప్రతి ఇంటికి చేరాలి

- ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల పై అధికారులతో సమీక్ష.
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష





**పెద్దపల్లి: జూన్,03 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)**

జిల్లాలో నిర్వహించనున్న గ్రామసభలు, వార్డు సభల ద్వారా ప్రభు త్వ కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై సందేశం ప్రతి ఇంటికి చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. బుధవారం ఎన్‌టీపీసీ కాకతీయ ఫంక్షన్ హాల్‌లో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్ )అరుణశ్రీ తో కలిసి ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, వ్యవసాయ, పోలీసు, వైద్య, విద్యుత్, నీటిపారుదల తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, గ్రామపంచాయతీలు, మున్సిపల్, పట్టణ ప్రాంతాల్లో వడదెబ్బ కారణంగా ఎవరైనా మరణిస్తే రాష్ట్ర ప్రభుత్వం రూ.4 లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేస్తుందని తెలిపారు. అయితే ఎక్స్‌గ్రేషియా మంజూరుకు ఎఫ్ఐఆర్, పోస్టుమార్టం నివేదిక, మరణ ధృవీకరణ పత్రం తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం (ఎన్ఎఫ్‌బీఎస్)ను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. కుటుంబంలో మరణం సంభవించిన అర్హులైన కుటుంబాలకు రూ.20 వేల ఆర్థిక సహాయం అందుతుందని, మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకుంటే ఎంపీడీవో లేదా తహసీల్దార్ స్థాయిలోనే మంజూరు ప్రక్రియ పూర్తవుతుందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 4, 6, 8, 10 తేదీల్లో నిర్వహించే గ్రామసభలు, వార్డు సభలను విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎస్ఐఆర్ కార్యక్రమం, సూపర్ ఎల్‌నినో ప్రభావం, తక్కువ వర్షపాతం పరిస్థితులు, ప్రత్యామ్నాయ పంటల సాగు, నీటి నిర్వహణ, విద్యుత్ రంగ అవసరాలపై ప్రజలకు సమగ్ర అవగాహన కల్పించాలని సూచించారు. ఎస్ఐఆర్ కార్యక్రమానికి సంబంధించి ప్రతి ఓటు రక్షణ, కార్యక్రమ షెడ్యూల్, సమర్పించాల్సిన పత్రాలు, దరఖాస్తు విధానం వంటి అంశాలను గ్రామసభల్లో పూర్తిస్థాయిలో వివరించాలని, ప్రజల సందేహాలను అక్కడికక్కడే నివృత్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు తక్కువ వర్షపాతం పరిస్థితుల్లో అనుసరించాల్సిన ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికలపై అవగాహన కల్పించాలని సూచించారు. జూలై 15, జూలై 30, ఆగస్టు 15 నాటికి సాధారణ వర్షాలు నమోదు కాకపోతే ఏ పంటలు సాగు చేయాలనే అంశంపై దశలవారీ కార్యాచరణ ప్రణాళికలను రైతులకు వివరించాలని తెలిపారు. గ్రామసభలు కేవలం ప్రభుత్వ సిబ్బందితో నిర్వహించే కార్యక్ర మాలుగా కాకుండా ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. సభల నిర్వహణ స్థలం, సమయం, ఉద్దేశ్యాన్ని ముందుగానే ప్రజలకు చేరవేసి భారీ స్థాయిలో ప్రజలను సమీకరించాలని సూచించారు. తక్కువ వర్షపాతం ఉన్నా ఆకస్మికంగా భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున గ్రామాల్లో బ్యాకప్ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, కాలువల పూడికతీత, అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టాలని తెలిపారు. ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రైడే కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం పెంచాలని, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది గ్రామసభల్లో పాల్గొని వడదెబ్బ నివారణ, వర్షాకాల వ్యాధుల నివారణ, తాగునీటి భద్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో పారిశుద్ధ్య నిర్వహణ అత్యుత్తమ స్థాయిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూసి మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నరేందర్, జిల్లా వ్యవ సాయ అధికారి శ్రీనివాస్, ఆర్డీవోలు గంగయ్య, సురేష్,గోదావరిఖని ఏసీపి రమేష్, జిల్లా స్థాయి అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నైపుణ్యాభివృద్ధికి గీతం పెద్దపీట

**పటాన్ చెరు, జూన్ 3, (తెలంగాణ వాణి రిపోర్టర్)**

అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలలో విద్యార్థులకు మార్గనిర్దేశం వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగంలో విద్యార్థులకు స్పష్టత, దిశానిర్దేశం అందించే లక్ష్యంతో, గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్, శిక్షణ, మార్గదర్శనం, వృత్తిపరమైన సలహాలు (టీఎంసీజీ) డైరెక్టర్ డాక్టర్ రోజీనా మాథ్యూ ఓ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. విద్యార్థులు పరిశ్రమకు సంబంధించిన నైపుణ్యాలను, కెరీర్ మార్గాలను నిర్మించుకోవడంలో సహాయపడటానికి రూపొందించిన సమగ్ర కెరీర్ మార్గ సూచీల శ్రేణిని ప్రవేశపెట్టారు. నేటి విద్యార్థులకు అపారమైన ఆశయాలు ఉన్నప్పటికీ, అభివృద్ధి చెందుతున్న అనేక రంగాలలో సరైన వృత్తి మార్గాన్ని ఎంచుకోవడంలో వారు తరచుగా ఇబ్బంది పడుతున్న విషయాన్ని టీఎంసీజీ నిపుణులు గుర్తించారు. దానిని అధిగమించేలా, ప్రాథమిక అభ్యాసం నుంచి పరిశ్రమకు సిద్ధమయ్యే వరకు విద్యార్థుల ప్రయాణాన్ని సులభతరం చేసే నిర్మాణాత్మక అభ్యాస మార్గాలను వారు అభివృద్ధి చేశారు. కృత్రిమ మేధ, డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ, సాఫ్ట్ వేర్ ఇంజనీరింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, ఎంబెడెడ్ సిస్టమ్స్, బ్లాక్ చెయిన్, వీఎల్ఎస్ఐ వంటి మరెన్నో సాంకేతికతలు అభివృద్ధి చెందడంతో, విద్యార్థులు తమ వృత్తి ప్రయాణాన్ని ఎక్కడ, ఎలా ప్రారంభించాలో గుర్తించడంలో తరచుగా తడబడుతున్నారు. ఈ అవసరాన్ని తీరుస్తూ, కొత్తగా ప్రారంభించిన మార్గ సూచీలు వృత్తి నిపుణులు కావాలనుకునే వారికి స్పష్టమైన, ఆచరణాత్మకమైక అభ్యాస మార్గాన్ని అందిస్తున్నాయి. సాంకేతికేతర కెరీర్ రంగాలతో సహా, మరిన్ని అదనపు మార్గ సూచీలు కూడా ప్రస్తుతం అభివృద్ధి దశలో ఉన్నాయి. ఈ కార్యక్రమం గురించి డాక్టర్ రోజీనా మాథ్యూ మాట్లాడుతూ, టెక్నాలజీ రంగం వేగంగా అభివృద్ధి చెందుతోందని, వృత్తిపరమైన విజయానికి నిరంతర అభ్యాసం అత్యవసరమని స్పష్టీకరించారు. తాము రూపొందించిన మార్గదర్శకాలు విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో, ఒక లక్ష్యంతో, నిర్మాణాత్మక మార్గదర్శనంతో అభివృద్ధి చెందుతున్న రంగాలను అన్వేషించంలో సహాయపడటానికి ఉద్దేశించినట్టు తెలియజేశారు. 'ఏమి నేర్చుకోవాలి, ఎప్పుడు నేర్చుకోవాలి, ప్రాథమిక స్థాయి భావనల నుంచి పరిశ్రమకు సిద్ధంగా ఉన్న నిపుణులుగా ఎలా ఎదగాలి అనే విషయాలను విద్యార్థులు అర్థం చేసుకోవడంలో సహాయపడటానికి ఈ మార్గ సూచీలను రూపొందించాం. ఒక విద్యార్థి ఒక రంగాన్ని మొదటిసారి అన్వేషిస్తున్నా లేదా నైపుణ్యాలను పెంచుకునే తదుపరి దశకు ప్రణాళిక వేస్తున్నా, ఈ వనరులు ఒక విలువైన ప్రారంభ బిందువుగా ఉపయోగపడతాయి' అని డాక్టర్ రోజీనా వివరించారు. పరిశ్రమ పోకడలు, సాంకేతిక పురోగతులకు అనుగుణంగా నిరంతరం అధునాతనను సంతరించుకునే సజీవ పత్రాలుగా ఈ మార్గ సూచీలను రూపొందించారు. భవిష్యత్ అభ్యాసకులకు ఈ వనరులు ప్రయోజనకరంగా ఉండేలా చూసేందుకు, లేదా మెరుగుదల కోసం సూచనలు తెలియజేయమని విద్యార్థులను అధ్యాపకులు ప్రోత్సహిస్తున్నారు. నైపుణ్యాభివృద్ధి దిశగా చురుకైన చర్యలు తీసుకోవాలని విద్యార్థులను ప్రోత్సహిస్తూ, 'ప్రారంభించడానికి ఉత్తమ సమయం నిన్న. రెండవ ఉత్తమ సమయం ఇప్పుడే' అని వారు ప్రేరేపిస్తున్నారు. విద్యార్థులకు ఆచరణాత్మక మార్గదర్శనం, మెంటార్‌షిప్, క్రమబద్ధమైన కెరీర్ అభివృద్ధి వనరులను అందించడం ద్వారా, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న నిపుణులను తీర్చిదిద్దడంలో గీతం యొక్క నిరంతర నిబద్ధతను ఈ కార్యక్రమం ప్రతిబింబిస్తోంది. 'అన్వేషించండి, నేర్చుకోండి, నిర్మించండి, ఎదగండి' అనేది ఈ పరివర్తనాత్మక కార్యక్రమానికి మార్గదర్శక సందేశంగా ఈ వినూత్న కార్యక్రమం నిలుస్తుంది.

# మహిళా సంఘాల ఆర్థిక అభ్యున్నతికి పెద్దపీట

- మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్, రైస్ మిల్ ఏర్పాటుకు త్వరలో భూమి కేటాయింపులు
- మహిళా సమాఖ్య భవనాలు నిర్మాణాలకు నిధులు
- అధికారిక కార్యక్రమాలలో ప్రజాప్రతినిధులకు ప్రథమ ప్రాధాన్యత
- స్లాటర్ హౌస్, కుల సంఘాలు, సబ్ స్టేషన్ల ఏర్పాటుకు స్థలాలు కేటాయింపు
- డిఆర్డిఏ, మెప్మ, రెవెన్యూ, ఎక్సైజ్, హెచ్ఎండిఎ శాఖల అధికారులతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష.



**పటాన్ చెరు, జూన్ 3, (తెలంగాణ వాణి రిపోర్టర్)**

సమాజంలో మహిళల ఆర్థిక స్వావలంబన, సామాజిక అభివృద్ధి, కుటుంబ సంక్షేమంలో మహిళా సంఘాలు (స్వయం సహాయక సంఘాలు) కీలక పాత్ర పోషిస్తున్నాయని.. నియోజకవర్గ పరిధిలోని ప్రతి స్వయం సహాయక సంఘానికి నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా రుణాలు మంజూరు చేయడంతో పాటు వారి అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అతి త్వరలో స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్, రైస్ మిల్లు ఏర్పాటుకు ప్రభుత్వ స్థలాలు కేటాయించబోతున్నట్లు తెలిపారు. మంగళవారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డిఆర్డిఏ, మెప్మ, యుడిసి, రెవెన్యూ, ఎక్సైజ్, హెచ్ఎండిఏ, శాఖల అధికారులతో వివిధ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని గ్రామాలు, మున్సిపాలిటీలు, డివిజన్ల ఏర్పాటుతో మహిళా సంఘాల సమాఖ్యలు డిఆర్డిఏ పరిధితో పాటు మెప్మా, యూడీసీల పరిధిలోకి వెళ్లడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా ప్రతి మహిళా సంఘానికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సకాలంలో రుణాలు మంజూరు చేయాలని డిఆర్డిఏ పిడి జ్యోతి కి సూచించారు. మహిళా సంఘాల ఆర్థిక అభ్యున్నతి కోసం కొల్లూరు లో పెట్రోల్ బంక్, గుమ్మడిదల మండలం కొత్తపల్లిలో రైస్ మిల్ ఏర్పాటుకు పరిపాలన అనుమతులు మంజూరయ్యాయని.. త్వరలో వీటి ఏర్పాటుకు భూ కేటాయింపులు చేయనున్నట్లు తెలిపారు. మహిళా సంఘాల అభ్యున్నతి కోసం చేపట్టే కార్యక్రమాలను స్థానిక ప్రజా ప్రతినిధుల ద్వారానే చేపట్టాలని సూచించారు. గుమ్మడిదలలో మండల స్థాయి మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి సిఎస్ఆర్ నిధులు కేటాయించనున్నట్లు తెలిపారు.

**డ్రగ్స్ నివారణకు సమగ్ర ప్రణాళిక**

సమాజాన్ని పట్టిపీడిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టేందుకు పోలీసు, ఎక్సైజ్ శాఖల అధికారులు సమన్వయంతో సమగ్ర ప్రణాళికను రూపొందించుకోవాలని ఎమ్మెల్యే జిఎంఆర్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రధానంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లతో పాటు శివారు కాలనీలు, పారిశ్రామికవాడలలో వీటి వినియోగం ఎక్కువగా సాగుతుందని తనకు ఫిర్యాదులు అందుతున్నాయని తెలిపారు. నిరంతరం నిఘా పెడుతూ డ్రగ్స్ వినియోగం, విక్రయాలను కట్టడి చేయడంతో పాటు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు.

**చెరువుల అభివృద్ధి పనులను వేగవంతం చేయండి**

పటాన్ చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువు, తిమ్మక్క చెరువు, దోషం చెరువుల సుందరీకరణ పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే జిఎంఆర్ సూచించారు. మూడు చెరువుల అభివృద్ధికి నిధులు మంజూరైన.. పనులు నత్త నడకన కొనసాగడంపై అసహనం వ్యక్తం చేశారు. సంబంధిత ఏజెన్సీ లతో సమన్వయం చేసుకుంటూ నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని జిహెచ్ఎంసి చెరువుల విభాగం డిఈ అనిల్ ను ఆదేశించారు.

**స్లాటర్ హౌస్.. కుల సంఘాలకు వెంటనే స్థలాలు కేటాయించండి..**

పటాన్ చెరు డివిజన్ పరిధిలో స్లాటర్ హౌస్ (పశువధశాల) ఏర్పాటు కోసం ప్రభుత్వం పరిపాలన అనుమతులు మంజూరు చేసిందని.. సంబంధిత రెవెన్యూ శాఖ అధికారులు వెంటనే భూమిని కేటాయించాలని మండల తహసిల్దార్ హరిబాబుకు ఎమ్మెల్యే జిఎంఆర్ సూచించారు. వీటితోపాటు కుల సంఘాలు, సబ్ స్టేషన్ల ఏర్పాటు కోసం సైతం స్థలాలు కేటాయించాలని కోరారు. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న రెవెన్యూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. అమీన్పూర్ డివిజన్ పరిధిలోని వడకపల్లి కోట అభివృద్ధి కోసం ఎన్ ఓ సి జారీ చేయాలని ఇప్పటికే కలెక్టర్ ను కోరడం జరిగిందని.. వెంటనే మంజూరు చేసేలా అధికారులతో సమన్వయం చేయాలని అమీన్పూర్ తహసిల్దార్ వెంకటేశంకు సూచించారు. లేనిపక్షంలో కోట అభివృద్ధి కోసం హెచ్ఎండిఏ ద్వారా మంజూరైన పది కోట్ల రూపాయల నిధులు వెనక్కి వెళ్ళిపోతాయని తెలిపారు. అమీన్పూర్ డివిజన్ పరిధి లోని లాలాబావి కాలనీ, చక్రపురి కాలనీలలో సీసీ రోడ్ల నిర్మాణం కోసం గతంలో శంకుస్థాపన చేయడం జరిగిందని, హైడ్రా పేరుతో పనులు ఆపడం సమంజసం కాదని అన్నారు. రెవెన్యూ శాఖ అధికారులు హైడ్రా అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కోరారు. అన్ని శాఖల అధికారులు ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి జ్యోతి, అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ సూర్యారావు, తహసిల్దారులు, వెంకటేష్, హరిబాబు, హెచ్ఎండిఏ డి ఈ రామారావు, ఎక్సైజ్ సీఐ పరమేశం, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి వ్యాప్తంగా డిపెండెంట్‌లకు నియామక పత్రాలు ఇవ్వాలి

### జీఎంకు వినతి పత్రం అందించిన ఏఐటీయుసి నాయకులు



**కొత్తగూడెం సింగరేణి, జూన్ 03 (తెలంగాణ వాణి)**
ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణిలోని అన్ని ఏరియాలలో గల డిపెండెంట్ లకు నియామక పత్రాలు అందించాలని గుర్తింపు సంఘమైన ఏఐటియుసి నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఈ మేరకు సంస్థ హెడ్ ఆఫీస్లో జనరల్ మేనేజర్ (పర్సనల్)కి మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ రాము మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా 400 మంది అనారోగ్యంతో మరణించిన, మెడికల్ అన్ఫిట్ అయిన డిపెండెంట్ వారసులకు మెడికల్ ఫిట్ అయి ఉన్నవారికి వెంటనే సింగరేణి యాజమాన్యం ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. ఏఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జీఎం (పర్సనల్) కి మెమోరండం ఇవ్వడం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమానికి కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ క్రిస్టఫర్, నాగయ్య, నితిన్, పిట్ సెక్రెటరీస్ జె.రమేష్, శ్యామ్, రామకృష్ణ, సుష్మిత తదితరులు పాల్గొన్నారు.
ప్రీ-ప్రైమరీ ఇన్స్ట్రక్టర్లు, ఆయాల పోస్టులకు జూన్ 9లోగా దరఖాస్తు చేసుకోవాలి

## 48 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ తాత్కాలిక నియామకాలు

### జిల్లా విద్యాశాఖాధికారి జి. శారదా

**పెద్దపల్లి: జూన్, 03 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి )**
తెలంగాణ ప్రభుత్వ ఆదేశాలు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు రాష్ట్ర ప్రాజెక్టు సంచాలకులు, సమగ్ర శిక్ష, తెలంగాణ, హైదరాబాద్ వారి ఉత్తర్వుల మేరకు పెద్దపల్లి జిల్లాలో 2026-27 విద్యా సంవత్సరానికి నూతనంగా 48 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ తరగతులు ప్రారంభించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి జి. శారదా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ 48 ప్రభుత్వ ప్రీ-ప్రైమరీ పాఠశాలల్లో తాత్కాలిక ప్రాతిపదికన 10 నెలల వేతనంతో ప్రీ-ప్రైమరీ ఇన్స్ట్రక్టర్లు ఆయాల నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు .ప్రీ-ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ పోస్టుకు ఇంటర్మీడియట్ (10o2) లేదా దానికి సమానమైన అర్హత కలిగి ఉండాలని, ప్రారంభ బాల్య విద్య లేదా ప్రాథమిక బోధనలో అర్హతలు కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు. ఆయా పోస్టుకు కనీసం 7వ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలని ఎంపికలో అభ్యర్థులకు సంబంధిత ప్రీ-ప్రైమరీ పాఠశాల ఉన్న ఆవాసం, అదే గ్రామ పంచాయతీ , అదే మండలం , అదే జిల్లా క్రమంలో ప్రాధాన్యత కల్పించబడుతుందని నోటిఫికేషన్ తేదీ నాటికి అభ్యర్థుల వయస్సు 18 నుండి 44 సంవత్సరాల మధ్య ఉండాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు 5 సంవత్సరాలు, మాజీ సైనికులకు 3 సంవత్సరాలు, దివ్యాంగులకు 10 సంవత్సరాల వయో సడలింపు వర్తిస్తుందని వివరిం చారు. అర్హతలు కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులతో పాటు విద్యార్హత, వయస్సు, నివాస ధృవీకరణ తదితర సంబంధిత సర్టిఫికెట్ల ప్రతులను జతచేసి, సంబంధిత ప్రీ-ప్రైమరీ పాఠశాల స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు 2026 జూన్ 9వ తేదీ సాయంత్రం వరకు సమర్పించాలని జిల్లా విద్యాశాఖాధికారి జి. శారదా కోరారు.ప్రీ-ప్రైమరీ విద్యను బలోపేతం చేయడానికి ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పదిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



**జగిత్యాల: జూన్ 03(తెలంగాణ వాణి ప్రతినిధి)**
ఇటీవల వెలువడిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి మంచి మార్కులు సాధించిన జగిత్యాల పట్టణంలోని గాంధీనగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు బొల్లి మనస్వి, రాయిళ్ల కృతిక, సింగారపు ప్రసన్నలు, పాఠశాల యాజమాన్యం మరియు గాంధీనగర్ నాయకులతో కలిసి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులను అభినందించి,వారి భవిష్యత్ విద్యాభ్యాసంలో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు.అలాగే పాఠశాలలో మౌలిక సదుపాయాల కొరత, ముఖ్యంగా అదనపు తరగతి గదులు, మరుగుదొడ్ల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పాఠశాలలో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు.

## జాతీయ స్థాయి బ్లాక్ బెల్ట్ సాధించిన కరాటే విద్యార్థులు.

### అభినందించిన ఇబ్రహీంపట్నం ఎస్. ఐ నవీన్ కుమార్.



**ఇబ్రహీంపట్నం జూన్ 3 (తెలంగాణ వాణి విలేకరి)**
జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ప్రధాన శిక్షకులు రాపోలు సుదర్శన్ ఆధ్వర్యంలో కరాటే అసోసియేషన్ ప్రధాన కార్యాలయం హైదరాబాద్ లో నిర్వహించిన జాతీయ స్థాయి బ్లాక్ బెల్ట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన కరాటే విద్యార్థులు వి.హరిప్రీత్, ఏ.హృషికేష్ లను శిక్షకులు ప్రవీణ్ కుమార్ మాస్టర్ సమక్షంలో ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఎస్. ఐ నవీన్ కుమార్ జాతీయ స్థాయి బ్లాక్ బెల్ట్ డిప్లొమా ప్రశంసా పత్రాన్ని,మెరిట్ విభాగంలో గెలుపొందిన బంగారు పథకాలను అందజేసి,ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా ఎస్.ఐ జి.నవీన్ కుమార్ మాట్లాడుతూ ఈ రోజుల్లో ఇలాంటి కరాటే ఆత్మరక్షణ,యుద్ధ విద్యలు అందరూ విద్యార్థి దశ నుండే నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు ప్రవీణ్ కుమార్,ఫోటోగ్రాఫర్ ప్రదీప్,మధు,కరాటే మాస్టర్లు,నవీన్,విశ్వ తేజ, కరాటే విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కొల్లూరు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయం నండి డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టండి

### సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ రెడ్డిని కోరిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు, జూన్ 3, (తెలంగాణ వాణి రిపోర్టర్)**
నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయాలన్న లక్ష్యంతో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో కొల్లూరు, ఉస్మాన్ నగర్, నాగులపల్లి ప్రాంతాలలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి కేటాయించడం జరిగిందని, గత కొంతకాలంగా అసాంఘిక శక్తులకు, మత్తు పదార్థాలకు కేంద్రాలుగా తయారవుతున్నాయని వెంటనే చర్యలు చేపట్టడంతో పాటు మత్తు పదార్థాల వినియోగం వల్ల వచ్చే అనర్థాలపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ రెడ్డికి పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బుధవారం గచ్చిబౌలిలోని సిపి కార్యాలయంలో కమిషనర్ రమేష్ రెడ్డిని కలిసి వివిధ అంశాలపై చర్చించారు. ప్రధానంగా



నియోజకవర్గ పరిధిలోని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గల డివిజన్లలో గత కొంతకాలంగా మత్తు పదార్థాల వినియోగం, విక్రయాలు పెద్ద ఎత్తున కొనసాగుతున్నయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానంగా యువతతో పాటు విద్యార్థులు, పేద, మధ్యతరగతి ప్రజలు మత్తు పదార్థాలకు బానిసై. అనారోగ్యానికి గురై ఆర్థికంగా చితికి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లల్లో అత్యధిక శాతం అత్యంత నిరుపేదలు జీవనం కొనసాగిస్తున్నారని, మత్తు పదార్థాల వినియోగం మూలంగా కుటుంబాలు రోడ్డున పడటంతో శాంతి భద్రతలు అదుపు తప్పుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశంలో వెంటనే చర్యలు చేపట్టకపోతే తీవ్ర పరిణామాలు ఉత్పన్నమయ్యే పరిస్థితి ఏర్పడబో తున్నాయని సిపి దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన సిపి రమేష్ రెడ్డి, అతి త్వరలో సమన్వయ కమిటీలు ఏర్పాటు చేయడంతో పాటు డ్రగ్స్ వాడకం మూలంగా ఎదురయ్యే పరిణామాలను ప్రజలకు స్వయంగా వివరించడం జరుగుతుందని తెలిపారు. నిరంతరం నిఘా పెట్టడంతో పాటు దుష్పరిణామాలపై వివిధ మాధ్యమాల ద్వారా అవగాహన కల్పిస్తామని తెలిపారు.

## ఉచిత మెగా ఐ క్యాంపును ప్రారంభించిన శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్యే బాలు నాయక్



**దేవరకొండ జూన్ 3( తెలంగాణ వాణి ప్రతినిధి)**
దేవరకొండ మండలం కొండభీమనపల్లి గ్రామంలో మునుకుంట్ల వెంకట్ రెడ్డి సౌజన్యంతో నిర్వహిస్తున్న ఉచిత మెగా ఐ క్యాంపు (కంటి పరీక్షలు మరియు శస్త్రచికిత్సలు) కార్యక్రమాన్ని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ ముఖ్య అతిథులుగా హాజరై ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా క్యాంపులో పాల్గొన్న ప్రజలకు వైద్య నిపుణులచే ఉచిత కంటి పరీక్షలు నిర్వహించగా, అవసరమైన వారికి కళ్లజోళ్లను పంపిణీ చేశారు. అలాగే శస్త్రచికిత్సలు అవసరమైన రోగులను గుర్తించి వారికి ఉచిత వైద్య సేవలు అందించే ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో నిర్వహిస్తున్న ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎంతో అభినందనీయమని అన్నారు. కంటి సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. సమాజ సేవా దృక్పథంతో ఈ క్యాంపును ఏర్పాటు చేసిన మునుకుంట్ల వెంకట్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు.తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యం కోసం నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలు సమాజ అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో కంటి వ్యాధుల నివారణకు, ముందస్తు గుర్తింపుకు ఇటువంటి శిబిరాలు ఎంతో ఉపయోగకరమని అన్నారు.అనంతరం క్యాంపు నిర్వాహకులు ముఖ్య అతిథులను శాలువాలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, వైద్య సిబ్బంది, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## జగిత్యాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ పోటీలు

**జగిత్యాల: జూన్ 3, (తెలంగాణ వాణి ప్రతినిధి)**
ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జగిత్యాలలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రాంగణంలో బుధవారం విద్యార్థినులకు పర్యావరణ పరిరక్షణపై వివిధ పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ జి. చంద్రయ్య పాల్గొని మాట్లాడుతూ.. పర్యావరణాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత నేటి యువతపై ఎంతైనా ఉందని, ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో పర్యావరణ అనుకూల అలవాట్లను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. కళాశాల ఎకో క్లబ్ ఇన్‌చార్జ్ డి. సుజాత ఈ కార్యక్రమానికి కన్వీనర్‌గా వ్యవహరించి, పోటీలను నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నివారణ, మొక్కల పెంపకం వంటి అంశాలపై నిర్వహించిన వివిధ పోటీల్లో కళాశాలకు చెందిన సుమారు 110 మంది విద్యార్థినులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. విద్యార్థినులు ప్రదర్శించిన నైపుణ్యాలను, సృజనాత్మకతను డా. జి. శ్రీలత, ఎస్. మల్లికార్జున్ లు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి పరిశీలించారు. పర్యావరణ పరిరక్షణపై విద్యార్థినులు చూపిన చొరవను వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది సత్యం, సునీత, జ్యోత్స్న, యాస్మిన్ సుల్తానా, లక్ష్మణ్, నరేశ్, వెంకటసాయి, వీణ తదితరులు పాల్గొని కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థినులకు త్వరలోనే బహుమతులు అందజేయనున్నట్లు కన్వీనర్ డి. సుజాత తెలిపారు.

# ఆకట్టుకున్న ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం

- పోషక విలువలున్న ఆహారాన్ని విద్యార్థులకు అందించాలి
- ఏసీజీ మధుసూదన్ రావు

**తెలంగాణ వాణి, ఉమ్మడి వరంగల్ బ్యూరో,( జూన్ 03 )**
: 2026 టెక్నికల్ టీచర్ సర్టిఫికెట్ కోర్స్ లో భాగంగా హనుమకొండ లష్కర్ బజార్‌లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ ఆకట్టుకుంది.విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అతిథులుగా ఏసీజీ మధుసూదన్ రావు,కోర్స్ ఇన్‌చార్జ్ విజయ్ మోహన్,కోర్స్ డైరెక్టర్ నయీమ్ పాషా హాజరై మాట్లాడారు.ఫుడ్ ఫెస్టివల్‌లో భాగంగా విద్యార్థులు స్వయంగా తయారు చేసిన వివిధ రకాల వంటకాలను ప్రదర్శించి,అతిథులకు వడ్డించారు.ఈ వంటకాలు పోషక విలువలు, విటమిన్లు,కార్బోహైడ్రేట్లు సమృద్ధిగా కలిగి ఉండేలా రూపొందించడం విశేషమని,విద్యార్థులలోని సృజనాత్మకత, నైపుణ్యం,అంకితభావం,స్నేహభావం ఈ కార్యక్రమం



ద్వారా ప్రతిబింబించాయని కొనియాడారు.విద్యార్థులు స్వయంగా ఆహార పదార్థాలను తయారు చేసి అందించడం అభినందనీయమని పేర్కొన్నారు.భోజనానంతరం అతిథులు విద్యార్థులను అభినందించి,భవిష్యత్తులో మరిన్ని వినూత్న కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యం ,ట్రైనింగ్ ఉపాధ్యాయురాలు సుమలత,విద్యార్థులు కవిత, ప్రవళిక ,సృజన,అనిత,జ్యోతిలక్ష్మి,కళ్యాణి, సౌజన్య, శోభ,జి. లేఖ, మానస, సుమలత తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు చెయ్యిని కోల్పోయిన యువకునికి అండగా నిలిచిన పైడి ఎల్లారెడ్డి



**ఎల్లారెడ్డి జూన్ 03 (తెలంగాణ వాణి)**
గడ్డి కట్టర్లో చేతుపడి నవ యువకుడు రాజారామ్ అనిల్ కుమార్ (32) చేయి కోల్పోయిన విషయం బిజెపి లింగంపేట మండల అధ్యక్షులు బొల్లారం క్రాంతి కుమార్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జపాన్ శాస్త్రవేత్త డాక్టర్ పైడిల్లా రెడ్డి లకు తెలియచేయగా స్పందించిన ఆయన ఆ యువకుడిని హైదరాబాద్ కు పిలుచుకొని అతనికి బైక్ ని నడిపే విధంగా మరియు చిన్న చిన్న వస్తువులను పట్టుకునే విధంగా ఫైబర్ చేతిని అమర్చడం జరిగింది. దీనికి పూర్తి ఖర్చు భరించిన పైడి ఎల్లారెడ్డి ఆ కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటానని చేతిని కోల్పోయినందుకు ఎలాంటి బాధపడద్దని అనిల్ కి ధైర్యం చెప్పాడు. అనిల్ కుటుంబ సభ్యులు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండలాధ్యక్షుడు బొల్లారం క్రాంతి కుమార్, మండల ప్రధాన కార్యదర్శులు ఆకుల విష్ణువర్ధన్, మార్గం సుభాష్, విజె వైయం నాయకులు దాసరి అనిల్, పట్టణ అధ్యక్షుడు నరేష్ భగవాన్, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి రాజారం రమేష్, గణేష్, బిజెపి కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 7వ తారీకు వరకు ప్రవేశాలు తీసుకోవాలి

### ప్రిన్సిపాల్ వై. శిరీష




**డిండి జూన్ 3( తెలంగాణ వాణి ప్రతినిధి)**
డిండి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో చేరేందుకు ఎంపికైన విద్యార్థులు జూన్ 7వ తారీకు వరకు కళాశాలలో ప్రవేశాలు తీసుకోవాలని డిండి ఆర్ పి ఆర్ పి ప్రిన్సిపాల్ వై. శిరీష బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ప్రవేశ పరీక్ష ఫలితాలు ప్రకటించినందున సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో విద్యార్థులు కళాశాలలో చేరాలన్నారు.

## గంజాయి అక్రమ రవాణా భగ్నం ఇద్దరు అరెస్ట్, 748 గ్రాముల గంజాయి స్వాధీనం

**పెద్దపల్లి: జూన్, 3 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)**
పెద్దపల్లి జిల్లా గోదావరిఖని లో గంజాయి అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసి వారి వద్ద నుంచి గంజాయి, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు నిర్వహించిన తనిఖీలలో బోరే కిషన్ (26), రామగుండం, లింగంపల్లి శ్రావణ్ కుమార్ (26), ఇందిరమ్మ కాలనీ, ఎన్‌టీపీసీ ప్రాంతాలకు చెందిన ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తుండగా అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో వారు గంజాయి కొనుగోలు చేసి కొంత వినియోగించడంతో పాటు మిగిలిన గంజాయిని ఎన్‌టీపీసీ ప్రాంతంలో కూలీ పనులు చేసే ఇతర రాష్ట్రాల కార్మికులకు విక్రయించేందుకు తీసుకువచ్చినట్లు అంగీకరించారు.పంచుల సమక్షంలో నిర్వహించిన తనిఖీలలో వారి వద్ద ఉన్న బ్యాగులో నుంచి 748 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.37,500గా అంచనా వేశారు. నేరానికి ఉపయోగించిన రెండు మొబైల్ ఫోన్లను కూడా పోలీసులు



స్వాధీనం చేసుకున్నారు. గంజాయి అక్రమ రవాణాను అడ్డుకుని, నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఎన్‌టీపీసీ ఎస్సై టి. ఉదయ్ కిరణ్‌తో పాటు పోలీసు సిబ్బందిని గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, సీఐ కృష్ణ కుమార్ రామగుండం ఉన్నతాధికారులు అభినందించారు.

## వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు టిఆర్ఎస్‌లో చేరిక



**ఎల్లారెడ్డి జూన్ 03 తెలంగాణ వాణి ప్రతినిధి**
టిఆర్ఎస్ పార్టీ ఎల్లారెడ్డి నియోజకవర్గం ఇంచార్జ్ ఎదురుగట్ల సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో లింగంపేట్ మండలం లో నీ మోతే గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు గాథం సాయిలు. కుంటెని సంగగౌడ్. సుపాల స్వామి. కుమ్మరి లింగం. గంగుల రమేష్. బ్యాగరి సాయిలు. ఎండి ఖదీర్.రాపర్తి సాయిలు. వడ్ల వెంకటి.రాములు నాయకులు వీరితో పాటు వివిధ పార్టీ కార్యకర్తలు సుమారు 40మంది చేరడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పోకల సాయిరాం. జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు జైల్ సింగ్. జిల్లా ఎస్ సీ సెల్ అధ్యక్షుడు శ్రీకాంత్. మండల సెక్రటరీ మహేందర్.పాల్గొనడం జరిగింది

## న్యాయవాదులకు ఉక్కు కవచం ప్రొటెక్షన్ యాక్ట్ చట్టం

**హర్షం వ్యక్తం చేసిన న్యాయవాదులు**



**ధర్మారం: జూన్ 03 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

న్యాయవాదులకు తెలంగాణ న్యాయవాదుల చట్టం -2026 ఉక్కు కవచం లాంటిదని, ఇకనుండి న్యాయవాదులు నిర్భయంగా బాధితుల తరపున వాదించవచ్చని లాయర్లకు మాత్రమే కాకుండా వారి కుటుంబ సభ్యులకు కూడా ఈ చట్టం ఎంతో రక్షణగా నిలుస్తుందని మేడారం సివిల్ కోర్ట్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం లింగారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్- 2026 మంగళవారం నుండి రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి వచ్చిన సందర్భంగా కోర్టు ఆవరణలో స్వీట్స్ పంచుకున్నారు. ఈ చట్టం ద్వారా వృత్తిపరమైన వీధుల్లో ఉన్న లాయర్లకు వారి కుటుంబ సభ్యులకు పూర్తి భద్రత లభిస్తుందన్నారు. అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ లోని ముఖ్యంశాలు లాయర్లు లేదా వారి కుటుంబ సభ్యులపై దాడులు, బెదిరింపులకు పాల్పడితే 6 నెలల నుంచి మూడేళ్ల వరకు జైలు శిక్షతో పాటు 25 వేల జరిమానా ఉంటుందన్నారు. నేరం పునరావృతమైతే శిక్ష ఏడేళ్ల వరకు పెరిగే అవకాశం ఉంటుందన్నారు. న్యాయవాదుల వృత్తి గౌరవాన్ని కాపాడటం తో పాటు భద్రతకు చట్టమైన రక్షణ కల్పించే దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలుపట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు బొట్ల లక్ష్మీ నరసయ్య, లీగల్ ఎయిడె కౌన్సిల్ అకారి రాజేశం, నూనె సత్యనారాయణ, రమణ రెడ్డి భీమారపు సంపత్, బండి సురేష్, ఏంపెల్లి ప్రకాష్, పురాణపు సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## అంతడుపుల నాగరాజుకు గౌరవ సత్కారం




**మందమర్రి జూన్ 03 (తెలంగాణ వాణి విలేకరి)**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఆలయ్ బలాయ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, బుధవారం జరిగిన ఉద్యమ కారుల అభినందన సభలో తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ సలహా దారులు, తెలంగాణ ధూమ్ ధామ్ వ్యవస్థా పకులు మందమర్రి పట్టణానికి చెందిన అంతడుపుల నాగరాజుకు గౌరవ సత్కారం లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ గవర్నర్ లు, బండారు దత్తాత్రేయ , విద్యాసాగర్ రావు లు అంతడుపుల నాగరాజు ను శాలువాలతో ఘనంగా సన్మానించి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమం లొ పాల్గొన్న ఎంపీలు, ఈటెల రాజేందర్,కొండా విశ్వేశ్వర రెడ్డి, సీనియర్ పాత్రికే యులు కప్పర ప్రసాద్ తదితర ప్రముఖులు, పలువురు ఉద్యమ కారులు నాగరాజు కు అభినందనలు తెలిపారు. అనంతరం నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావం సందర్భంగా మాజీ గవర్నర్ ల చేతుల మీదుగా ఎం పి ఈటెల రాజేందర్, కొండా విశ్వ శ్వర రెడ్డి సమక్షం లొ నాతోటి ఉద్యమ కారులు దరువు ఎల్లన్న పలువురు ఉద్యమ కారుల నడుమ ఇంతటి ప్రముఖుల చేతుల మీదుగా సత్కారం పొందడం సంతోషంగా ఉందని ఈ సందర్బంగా పౌండేషన్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సిఇఆర్ క్లబ్ లొ ఈ నెల 07న జిల్లా స్థాయి పెన్కాక్ సిలాట్ పోటీలు



**మందమర్రి జూన్ 03 (తెలంగాణ వాణి విలేకరి)**

మందమర్రి పట్టణం లోని సి ఇ ఆర్ లొ ఈ నెల 07 వ తేదీన మంచిర్యాల జిల్లా స్థాయి పెన్కాక్ సిలాట్ పోటీలను నిర్వ హిస్తున్నట్లు మంచిర్యాల జిల్లా పెన్కాక్ సిలాట్ స్పోర్ట్స్ అసోసియేషన్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ రంగు శ్రీనివాస్ తెలిపారు. బుధవారం ప్రెస్ క్లబ్ సమావేశం లొ ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇలాంటి క్రీడలను ఎంచుకున్నామ ని ఈ క్రీడా కేంద్ర ప్రభు త్వం చే గుర్తింపు పొందిందని తెలిపారు. అలాగే ఈ క్రీడలో జాతీ యస్థాయిలో పతాకాలు సాధించిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే ఉద్యోగ నోటిఫికేషన్ లో రిజర్వేషన్స్ వర్తిస్తాయ ని అన్నారు.ఇంతకు ముందు ఈ క్రీడలో చాలా మంది ఉద్యోగాలు ఇతర రాష్ట్రాల క్రీడాకారులు పొందారని తెలంగాణ రాష్ట్రానికి ఈ క్రీడా కొత్తది అయినప్పటికీ త్వరలో తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం నుండి కూడా ఈ క్రీడకు గుర్తింపు లభిస్తుంద ని వారు ఆశాభావం వ్యక్తం చేశారు అలాగే ఈ 07 న జరిగే జిల్లా స్థాయి పోటీలలో గెలుపొందిన విద్యార్థులు ఈ నెల 14 న హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెన్కాక్ సిలాట్ స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి రాజేశ్వర్. కోశాధికారి మోయిన్ ఖాన్. సలహా దారులు రంగ రమేష్. జాయింట్ సెక్రెటరీ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పీహెచ్ఎస్ తెల్లాపూర్ విద్యార్థులకు బాసర ఐఐఐటిలో సీట్లు

**అభినందించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**తెల్లాపూర్, జూన్ 3: (తెలంగాణ వాణి ప్రతినిధి)**



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెల్లాపూర్‌కు చెందిన పలువురు విద్యార్థులు ప్రతిష్టాత్మకమైన బ
బాసర ఐఐఐటి లో ప్రవేశాలకు ఎంపిక కావడం పట్ల పటాన్‌చెరు నియోజకవర్గ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు సాధించిన ఈ విజయం పాఠశాలకు, తల్లిదండ్రులకు గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంపికైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. భాస్కర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఇటువంటి విజయాలు సాధించడం ఎంతో హర్షణీయమని అన్నారు. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం మరియు తల్లిదండ్రుల సహకారంతో ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు ఉన్నత విద్యా అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

# అటవీశాఖ ఆధ్వర్యంలో పర్యావరణంపై అవగాహన కార్యక్రమం

**వనపర్తి : జూన్ 3, (తెలంగాణ వాణి ప్రతినిధి ) :**

వనపర్తి జిల్లా కేంద్రంలోని ఏకో పార్కులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పర్యావరణ వారోత్సవాల్లో భాగంగా అటవీశాఖ ఆధ్వర్యంలో పర్యావరణం పై అవగాహన కల్పిస్తూ సైక్లింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సైక్లింగ్ కార్యక్రమానికి వనపర్తి మున్సిపల్ చైర్పర్సన్ మాధవి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, స్థానికులతో కలిసి ఎకో పార్కులో ఐదు కిలోమీటర్ల మేర సైక్లింగ్, వాకింగ్ కార్యక్రమంలో పాల్గొని సైకిల్ తొక్కి పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరికీ మొక్కలు నాటడం, పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పించి, రాష్ట్రంలో 33 శాతం అటవీ సంపదను పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని



పేర్కొన్నారు. మానవాళి మనుగడకు చెట్లే ప్రాణాధారమని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. పర్యావరణాన్ని కాపాడుకోవడం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించగలమని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వం అడవుల విస్తీర్ణాన్ని ఇంకా పెంచేందుకు చర్యలు చేపట్టబోతుందని తెలిపారు. ప్రతి ఒక్కరికి అడవుల పెంపకంపై అవగాహన కల్పిస్తామని చెప్పారు. సైక్లింగ్, వాకింగ్ ట్రాక్ సందర్శించి అటవీ శాఖ పరిధిలో చెక్ డాం లు, కుంటాలను పరిశీలన చేయడం జరిగింది అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పర్యావరణ వారోత్సవాల్లో భాగంగా అదేవిధంగా ప్రపంచ సైకిల్ దినోత్సవం సందర్భంగా ఈరోజు ఎకో పార్కులో సైక్లింగ్ కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. మొక్కలు నాటడం పై ప్రజలలో అవగాహన కల్పించి, జిల్లాలో అటవీ విస్తీర్ణం పెంచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా అటవీశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై ఎమ్మెల్యే, కలెక్టర్ కు చిత్ర ప్రదర్శన ద్వారా అటవీశాఖ అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి శివ ఆశిష్, వనపర్తి మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, డిపిఆర్ఓ సీతారాం, డి వై ఎస్ ఓ సుధీర్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఒంటరైన చిన్నారికి మేఘన అభయహస్తం అందజేత



**వనపర్తి : జూన్ 3, (తెలంగాణ వాణి ప్రతినిధి )**

పెద్దమందడి మండలం దొడగుంటపల్లి గ్రామానికి చెందిన రేణుక దీర్ఘకాల వ్యాధితో బాధపడుతూ బుధవారం మృతి చెందింది .ముదిరాజ్ కుటుంబానికి చెందిన రేణుక తల్లిదండ్రులు చని పోయారు, భర్త లేడు, తాను చనిపోతానని తెలిసి తన చిన్నారి కూతురు భవ్యశ్రీని కంటికి రెప్పలా కాపాడుకుంటూ 5వ తరగతి వరకు చదివించింది గత కొంతకాలంగా ఆరోగ్యం సహకరించక పోవడంతో ఇంట్లోనే ఉండేది మంగళవారం రాత్రి అనుకోకుండా ఆమె ఆరోగ్య పరిస్థితి విషమించింది ఆసుపత్రికి తీసుకువెళ్లిన ఫలితం లేకపోయింది. అమె మృతి చెందడంతో ఆమె తరపు బంధువులు ఆసుపత్రి నుంచి మృతదేహాన్ని ఇంటికి తీసుకు వచ్చారు. తనకున్న ఒకే ఒక ఆధారం తన తల్లి చనిపోవడంతో ఆ చిన్నారి హృదయ వేదనతో ఏడ్చిన ఏడుపులు చూపరులను సైతం కన్నీళ్లు పెట్టించాయి. రేణుక మృతదేహాన్ని ఖననం చేసేందుకు కూడా ఆర్థిక స్తోమత లేకపోవడంతో గ్రామస్తులు చందాలు వేసుకుని ఆమె దహన సంస్కారాలకు తోడ్పాటు అందించారు. విషయం తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు తీవ్ర మనోవేదనకు గురై తక్షణ సహాయంగా 5000 రూపాయలు అందించారు. చిన్నారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆమె చదువును, బాగోగులను సైతం చూస్తానని అధైర్యం వద్దని ఎమ్మెల్యే భరోసా కల్పించారు.

## ఉచిత యూరాలజీ వైద్య శిబిరానికి విశేష స్పందన

**హసన్‌పర్తి, జూన్ 3(తెలంగాణ వాణి ప్రతినిధి)**

హసన్‌పర్తి పాత మార్కెట్ వద్ద శ్రీ శరణ్య హాస్పిటల్ ఆధ్వర్యంలో కిడ్నీలకు సంబంధించిన వ్యాధులపై (యూరాలజీ) ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను పంపిణీచేశారు. ఈకార్యక్రమానికి వరంగల్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వీసం సురేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నేటి సమాజంలో ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతూ తమ ఆరోగ్యం పట్ల తగిన శ్రద్ధ చూపడం లేదన్నారు. ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ప్రతి ఒక్కరూ సమయానుకూలంగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన శ్రీ శరణ్య హాస్పిటల్ యాజమాన్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా ఆసుపత్రులను సంప్రదించి వైద్య సహాయం పొందాలని ప్రజలకు సూచించారు. ఈ శిబిరంలో ప్రముఖ యూరాలజీ వైద్య




నిపుణులు డాక్టర్ బి.వి. రెడ్డి, ఎర్రగట్టుగుట్ట దేవస్థానం మాజీ చైర్మన్ ఆరెల్లి వెంకటస్వామి, ధర్మకర్త గరిగా రాజు, జన్ను అశోక్, మేకల రవీందర్, ఫిజీషియన్ డాక్టర్ పూర్ణ, గోగుర్ల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## భూ తగాదాల్లో సెటిల్‌మెంట్లు చేసేవారికి కౌన్సిలింగ్ ఇవ్వాలి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్**

**హసన్ పర్తి జూన్ 3 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

భూ తగాదాల కేసుల్లో మధ్యవర్తిత్వం పేరుతో సెటిల్‌మెంట్లకు పాల్పడుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేసే రౌడీషీటర్లకు ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ స్టేషన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కేయూసీ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన పోలీస్ కమిషనర్‌కు సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత, ఏసీపీ నర్సింహరావు, ఇన్‌స్పెక్టర్ రవికుమార్ పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. బాలమిత్ర పోలీస్ స్టేషన్ క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించారు. స్టేషన్‌కు సంబంధించిన రికార్డులు, రౌడీషీటర్లు,అనుమానితుల వివరాలను పరిశీలించి వారి ప్రస్తుత కార్యకలాపాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ తగాదాల్లో తలదూర్చే రౌడీషీటర్లు, బెదిరింపులకు పాల్పడే వ్యక్తులకు ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. రౌడీషీటర్ల పట్ల ఎలాంటి సానుభూతి




ధోరణి ప్రదర్శించకుండా, వారి కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని ఆదేశించారు. విద్యాసంస్థల్లో సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వినియోగం, ట్రాఫిక్ నిబంధనలపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు నవీన్ కుమార్, కళ్యాణ్ కుమార్, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా బదిలీ కౌన్సిలింగ్

- సిబ్బంది ఆరోగ్యం, సేవలు, పనితీరుకు ప్రాధాన్యం ఇస్తూ బదిలీ
- వివాదాలకు తావులేకుండా ప్రజల కోసం పని చేయాలి
- సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్

**సూర్యాపేట జూన్ 3 (తెలంగాణ వాణి బ్యూరో )**

జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వర్తిస్తున్న 77 మంది హెడ్ కానిస్టేబుళ్ల కు, 25 మంది కానిస్టేబుళ్లకు పారదర్శకంగా కౌన్సిలింగ్ నిర్వహించి బదిలీ ఉత్తర్వులు జారీచేసిన జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్, వివాదాలకు తావులేకుండా ఒత్తిడిని, సమస్యలను అధిగమిస్తూ ప్రజలకు పోలీసు సేవలు అందించడంలో చట్ట పరిధిలో సమర్థవంతంగా పనిచేయాలని ఆదేశించారు. సూర్యాపేట జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ ల నందు పని చేస్తూ అయా పోలీస్ స్టేషన్ ల నందు సర్వీసు కాలం పూర్తి చేసుకున్న 77 మంది హెడ్ కానిస్టేబుళ్లకు, 25 మంది కానిస్టేబుళ్లకు జిల్లా పోలీసు కార్యాలయం నందు పారదర్శకంగా కౌన్సిలింగ్ నిర్వహించి సిబ్బంది కోరుకున్న పోలీస్ స్టేషన్ కు బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పి నరసింహ ఐపిఎస్ మాట్లాడుతూ కోరుకున్న చోటుకు పోస్టింగ్ ఇచ్చాం, అనుభవాన్ని ఉపయోగించి పోలీసు సేవలు అందించాలని దిశా నిర్దేశం చేశారు. జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ల నందు పని చేస్తూ సుదీర్ఘకాలం ప్రజలకు సేవలు అందించిన అనుభవం ఉన్నదని, కష్టమైన పరిస్థితుల్లో కూడా ఉద్యోగం నిర్వహించి ఈ స్థాయికి వచ్చారన్నారు. మీ యొక్క పూర్తిస్థాయి అనుభవాన్ని ఉపయోగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, పోలీస్ స్టేషన్లో స్టేషన్ హౌజ్ అధికారికి, జూనియర్స్ కు, తోటి సిబ్బందికి పనిలో కలుపుకుని కష్ట పడి పని చేస్తూ ఆదర్శంగా ఉండాలని తెలిపినారు. కేసుల దర్యాప్తులో నైపుణ్యం, మెళకువలు చూపాలి, కొత్త చట్టాల ప్రకారం హెడ్ కానిస్టేబుల్




స్టేషన్ ఇంఛార్జి అధికారిగా పోలీస్ స్టేషన్ లో అన్ని విధులను, పనులను పర్యవేక్షణ చేయాలి. సమస్యలు, ఫిర్యాదులను పై అధికారుల దృష్టిలో పెట్టాలి. అధికారులతో మంచి సమన్వయం కలిగి ఉండాలి అన్నారు. హెడ్ కానిస్టేబుల్ బాధ్యతగా ఉండకపోతే స్టేషన్ లో ఉన్న క్రింది స్థాయి సిబ్బంది పనిలో నైపుణ్యం సాధించలేరన్నారు. స్టేషన్ పరిధిలో జరిగే సాంఘిక కార్యకలాపాలు గుర్తించి నిరోధించడంలో కృషి చేయాలని సూచించారు. మంచి ఆహార అలవాట్లు కలిగి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి, సమయం దొరికినప్పుడు వ్యాయామం చేయడం, యోగ చేయడం లాంటి చేయాలన్నారు. రోడ్డు ప్రయాణ సమయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు, విధులు నిర్వర్తించే చోటే నివాసం ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ అధికారి మంజు భార్గవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, పోలీస్ సంఘం అధ్యక్షులు ఎస్ఐ రామచందర్ గౌడ్, సెక్షన్ సూపరింటెండెంట్ సవితా రాణీ, సీసీ సందీప్, సిబ్బంది ఉన్నారు.



## తెల్లాపూర్‌లో ఘనంగా హరీష్ రావు జన్మదిన వేడుకలు

**తెల్లాపూర్, జూన్ 3 (తెలంగాణ వాణి)**

తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు, తెల్లాపూర్ మాజీ సర్పంచ్ మల్లెపల్లి సోమిరెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి, సిద్దిపేట శాసన సభ్యులు టీ హరీష్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లాపూర్ మున్సిపల్ భవనం సమీపంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి హరీష్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు ప్రజలకు గిఫ్ట్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ హరీష్ రావు తెలంగాణ అభివృద్ధి, రైతు సంక్షేమం, పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రజానాయకుడని కొనియాడారు. హరీష్ రావు మరెన్నో సంవత్సరాలు ప్రజలకు సేవలందించాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

## టీకాల పంపిణీలో అలసత్వం వద్దు...

- సమయపాలన పాటించాలని అధికారులకు ఆదేశం
- డిఎంహెచ్వో డాక్టర్ రజిత



**రాజన్న సిరిసిల్ల,జూన్ 03 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి) :**

టీకాల ప్రక్రియలో ఎటువంటి అలసత్వం వహించకూడదని డిఎంహెచ్వో డాక్టర్ రజిత అధికారులను హెచ్చరించారు. ముస్తాబాద్ మండలంలోని ఆవునూరు గూడెం ఉపకేంద్రం, చికోడు ఉపకేంద్రం మరియు గంభీరావుపేట మండలంలోని లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను డిఎంహెచ్వో డాక్టర్ రజిత ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రాల రికార్డులను మరియు వ్యాధి నిరోధక టీకాల నిల్వలను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్వో డాక్టర్ రజిత మాట్లాడుతూ పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలను నిర్ణీత సమయంలో మరియు సరైన మోతాదులో అందించాలని అన్నారు. 0-5 సంవత్సరాల లోపు పిల్లలకు భవిష్యత్తులో ప్రాణాంతక వ్యాధులు రాకుండా టీకాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. టీకా వేయించుకున్న తర్వాత పిల్లలకు స్వల్పంగా జ్వరం రావడం, ఇంజెక్షన్ చేసిన ప్రదేశంలో చర్మం ఎర్రబడడం లేదా వాపు రావడం వంటివి సహజమని, ఇవి మూడు రోజుల్లో తగ్గిపోతాయని, కావున తల్లిదండ్రులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. సిబ్బంది విధుల్లో సమయపాలన తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల ప్రోగ్రాం అధికారి డాక్టర్ సంపత్ కుమార్ మరియు డిప్యూటీ డెమో రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## తన్నీరు హరీష్ రావుకు జన్మదిన శు భాకాంక్షలు తెలిపిన అంతగిరిపల్లి చిట్టి ఉమేశ్వర్

**తెల్లాపూర్, జూన్ 3 (తెలంగాణ వాణి)**

మాజీ మంత్రి వర్యులు సిద్దిపేట శాసన సభ్యులు తన్నీరు హరీష్ రావు జన్మదిన సందర్భంగా తెల్లాపూర్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు అంతగిరిపల్లి చిట్టి ఉమేశ్వర్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఉమేశ్వర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సేవలో హరీష్ రావు అందిస్తున్న సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసే నాయకుడిగా హరీష్ రావు ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు. తన్నీరు హరీష్ రావు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండి మరిన్ని సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కూడా హరీష్ రావుకు శు భాకాంక్షలు తెలిపారు.

## టియుడబ్ల్యూజె (ఐజెయు) నకిరేకల్ మండల కమిటీ ఎన్నిక

**నకిరేకల్ : జూన్ 3 (తెలంగాణ వాణి ప్రతినిధి గోవర్ధన్)**

తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ నకిరేకల్ మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణ రెడ్డి తెలిపారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా బెల్లి సాయికుమార్ ప్రధాన కార్యదర్శిగా గడగోజు రవీంద్ర చారి, ఉపాధ్యక్షుడిగా మోహన్, కోశాధికారి గోపి, కార్యదర్శిగా నరసింహ, సహాయ కార్యదర్శిగా సైదులు, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా నాగార్జున రెడ్డి, రాజు, చందు, గోవర్ధన్ ఎన్నికయ్యారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి, యూనియన్ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు . జర్నలిస్టుల సంక్షేమం



అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డు, ఇండ్లు, ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు. జర్నలిస్టుల ఎన్నికకు సహకరించినందుకు అధ్యక్షులు సంగ సభ్యులతోపాటు గార్లపాటి కృష్ణారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటాం - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్, జూన్ : 03 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**

బాధిత కుటుంబాలకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఈ సంవత్సరం జనవరి 5న ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న 2012 బ్యాచ్ కానిస్టేబుల్ రాథోడ్ విలాస్ (35) గుండెపోటుతో మృతి చెందారు. స్వర్గస్తులైన కానిస్టేబుల్‌కు భార్య జ్యోతి, ఇద్దరు పిల్లలు రాథోడ్ రష్మిక, రాథోడ్ తనిష్ ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో రాథోడ్ విలాస్ కుటుంబ సభ్యులైన భార్య జ్యోతి, అన్నయ్య కైలాష్‌లకు భద్రత పథకం ద్వారా మంజూరైన రూ. 8 లక్షల ఆర్థిక సహాయానికి సంబంధించిన పత్రాలను జిల్లా ఎస్పీ అందజేశారు. ఇందులో భార్య జ్యోతికి రూ. 4 లక్షలు, పిల్లలు రాథోడ్ రష్మిక మరియు రాథోడ్ తనిష్‌ల పేర్లపై తలా రూ. 2 లక్షల చొప్పున ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేయడం జరిగింది. కానిస్టేబుల్ రాథోడ్ విలాస్ మరణం పోలీసు శాఖకు తీరని లోటని ఎస్పీ పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి పోలీసు శాఖ అన్ని విధాలుగా అండగా ఉంటుందని, ప్రభుత్వం ద్వారా రావలసిన అన్ని లబ్ధులు త్వరగా అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో శివకుమార్, సీసీ కొండరాజు, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు పూదరి రవీందర్ గౌడ్.



**హుస్నాబాద్ జూన్ 3 (తెలంగాణ వాణి ఆర్.సి)**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో స్వర్గీయులు బుర్ర రాజయ్య గౌడ్ దశ దినకర్మ పాల్గొన్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ప్రముఖ సంఘ సేవకులు వలస సుభాష్ చంద్రబోస్ వారి చిత్రపటానికి పూలు వేసి ఘనమైన నివాళులర్పించారు. రాజయ్య కష్టపడి పైకి వచ్చిన వ్యక్తని ఆయన మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమని వారు పేర్కొన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని వేడుకుంటూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వారి కుమారుడు బుర్ర సంతోష గౌడ్, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం పట్టణ అధ్యక్షులు పూదరి రవీందర్ గౌడ్, పూదరి ముత్తయ్య గౌడ్, బుర్ర గంగయ్య గౌడ్, తాళ్లపల్లి కొమురయ్య గౌడ్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ విస్తరణ పనుల్లో వేగం పెంచాలి...

**కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**రాజన్న సిరిసిల్ల, జూన్ 03 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి) :**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ పనుల్లో మరింత వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వీటీఏడీఏ (వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ) ఆద్వర్యంలో రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు, నిత్యాన్నదాన సత్రం, బద్ది పోచమ్మ ఆలయం అభివృద్ధి పనులు, ప్రధాన రోడ్డు విస్తరణ పనులను కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతిపై ఆర్ అండ్ బీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులు వేగంగా పూర్తి చేయడంపై అధికారులకు పలు సూచనలు చేశారు. రాజన్న ప్రధాన ఆలయ విస్తరణ, ఇతర ప్రతి అభివృద్ధి పనికి సంబంధించి ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు. పనుల్లో వేగం పెంచాలని, అవసరమైన పనివారి సంఖ్య మరింత పెంచాలని ఆదేశించారు. రాజన్న ఆలయం నుంచి మూల వాగు బ్రిడ్జి వరకు కొనసాగుతున్న ప్రధాన రోడ్డు విస్తరణ పనులను కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. పనుల పురోగతి, పూర్తి చేయడం పై వేములవాడ మున్సిపల్ అధికారులను ఆరా తీశారు. పనులు వేగంగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. రాజన్న, బద్ది పోచమ్మ ఆలయాల విస్తరణ, అభివృద్ధి పనులు, నిత్యాన్నదానం సత్రం నిర్మాణ పనులు, రోడ్డు విస్తరణ పనులు ఎప్పటిలోగా పూర్తి చేస్తారో గడువు తేదీ ఇవ్వాలని ఆయా శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. ఈ సమావేశంలో ఆర్అండ్ బీ ఈఈ నరసింహాచారి, వేములవాడ ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, ఆలయ డిప్యూటీ ఈఓ భాస్కర్ శర్మ, ఆర్ అండ్ బీ డీఈ శాంతయ్య, వేములవాడ మున్సిపల్ కమిషనర్ లోకేష్, తహసీల్దార్ జయంత్, టీపీఓ అన్సార్ తదితరులు పాల్గొన్నారు.

# వార్డు సభలు పకడ్బందీగా విజయవంతం చేయాలి

**మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ఆదేశం**

**వేములవాడ, జూన్ 03 (తెలంగాణ వాణి ప్రతినిధి) :**





వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అధ్యక్షతన వార్డు ఆఫీసర్లతో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు పట్టణంలో ప్రజా పాలన ప్రగతి కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించడం జరుగుతోందని స్పష్టం చేశారు. నేటి నుంచి ప్రారంభం కానున్న వార్డ్ సమావేశాలను అత్యంత ప్రణాళికాబద్ధంగా నిర్వహించి, విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. శాసనసభ్యుల ఆశయాలకు అనుగుణంగా పట్టణాన్ని అన్ని రంగాల్లో ముందంజలో ఉంచేందుకు ఈ కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. ?ముఖ్యంగా రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యల కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. పట్టణంలో పారిశుధ్యాన్ని మెరుగుపరచడానికి 'సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్, 2026' నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని, ఎక్కడికక్కడ చెత్తను శాస్త్రీయంగా సేకరించి తరలించాలని ఆదేశించారు. వర్షపు నీరు నిల్వ ఉండకుండా నీటి స్తబ్దత నివారణకు చర్యలు చేపట్టాలని, ఇందుకోసం కాలువల నిర్మూలన మరియు శుభ్రపరిచే పనులను వేగవంతం చేయాలన్నారు. "జల్ సంచయ్ -- జల్ భాగీధారి" కింద పట్టణంలో రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ల నిర్మాణం చేపట్టాలని, కలుషిత నీటి సమస్య రాకుండా తాగునీటి సరఫరా మరియు క్లోరినేషన్ నిర్వహణను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. పట్టణంలోని రోడ్లు, వీధిలైట్ల నిర్వహణను ఎప్పటికప్పుడు చూసుకోవాలని, పర్యావరణ పరిరక్షణ కార్యకలాపాలలో భాగంగా ప్రతి వార్డులో ప్లాంటేషన్ పనులను ముమ్మరం చేయాలని స్పష్టం చేశారు. ?వార్డు సభలకు వచ్చే ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను స్వయంగా పరిశీలించి వార్డు సభల ద్వారానే వాటిని తక్షణమే పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నేతృత్వంలో సాగుతున్న ఈ పట్టణ ప్రగతి కార్యక్రమాలలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని, వార్డుల వారీగా జరిగే ఈ సభలకు ప్రజలందరూ పెద్ద ఎత్తున హాజరై పట్టణాభివృద్ధిలో భాగస్వాములు కావాలని చైర్మన్ పుల్కం రాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లోకేష్, మేనేజర్ సంపత్ రెడ్డి, వార్డ్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు

# వేములవాడలో సరికొత్త పర్యాటక శోభ...

- భక్తుల కోసం సిద్ధమైన శివలింగ రూపం
- దక్షిణ కాశీలో ఆధ్యాత్మిక సందడి
- పర్యాటకులను ఆకట్టుకుంటున్న గుడి చెరువు బండ్ పార్క్ సుందరీకరణ

**వేములవాడ, జూన్ 03 (తెలంగాణ వాణి ప్రతినిధి) :**







భక్తి పారవశ్యానికి నిలయం, రాజరాజేశ్వరుని క్షేత్రం వేములవాడ. ఆ పరమేశ్వరుని దివ్య సన్నిధిలో, ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లేలా ఇప్పుడు గుడి చెరువు బండ్ పార్క్ సరికొత్త రూపును సంతరించుకుంది. వేములవాడ గుడి చెరువు బండ్ పార్కును భక్తి భావం పెంచేలా ఆహ్లాదం, ఆనందాన్ని పంచేలా వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో అందంగా తీర్చిదిద్దుతున్నారు. పవిత్రమైన ఈ క్షేత్రానికి వచ్చే భక్తుల మనసులను భక్తి సాగరంలో ఓలలాడించేలా, ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడే రీతిలో సుందరీకరణ పనులు పూర్తి కావడంతో ఆ ప్రాంతమంతా శివనామ స్మరణతో మార్మోగిపోతోంది. ?దైవిక శక్తికి ప్రతిరూపంగా, పార్కు ప్రాంగణంలో 40 అడుగుల ఎత్తైన మహాశివుడి దివ్య విగ్రహం భక్తులను కనువిందు చేస్తోంది. ఆ పరమేశ్వరునితో పాటు, అష్ట సిద్ధులకు ప్రతీకగా సప్తమాత్రికల విగ్రహాలను అత్యంత రమణీయంగా ప్రతిష్టించారు. ఈ విగ్రహాల ఏర్పాటుతో గుడి చెరువు బండ్ పార్క్ ఇప్పుడు కేవలం ఒక విహార కేంద్రంగానే కాకుండా, సాక్షాత్తు కైలాస ప్రాంగణాన్ని తలపిస్తూ ఆధ్యాత్మిక శక్తి కేంద్రంగా మారింది. ?జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రత్యేక చొరవతో, భక్తుల కోరిక మేరకు ఈ పుణ్యక్షేత్రానికి మరింత శోభను తీసుకురావాలన్న లక్ష్యంతో అధికారులు ఈ పనులను అత్యంత భక్తిశ్రద్ధలతో పూర్తి చేశారు. ఆధ్యాత్మిక చింతనతో పాటు ప్రశాంతమైన వాతావరణం కోసం పార్కును తీర్చిదిద్దడం పట్ల భక్తులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ క్షేత్ర సౌందర్యాన్ని మరింత ఇనుమడింపజేసేలా, త్వరలోనే గుడి చెరువులో బోటింగ్ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకురావడానికి పర్యాటక శాఖ వేగంగా అడుగులు వేస్తోంది. ప్రశాంతమైన జలధారల మధ్య బోటు ప్రయాణం చేస్తూ, తీరాన కొలువుదీరిన మహాశివుని దర్శనం చేసుకోవడం భక్తులకు ఒక అద్భుతమైన దివ్యానుభూతిని అందించనుంది. ఆధ్యాత్మికత, పర్యాటకం కలగలిసిన ఈ సుందర దృశ్యం, వేములవాడ పుణ్యక్షేత్ర కీర్తిని దశదిశలా వ్యాపింపజేసేలా ఉంది.

**ప్రారంభానికి సిద్ధం చేయాలి - జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ :**

తుది దశకు చేరుకున్న బండ్ పార్క్ మిగతా అభివృద్ధి పనులను పూర్తి చేసి, బోటింగ్ సదుపాయం అందుబాటులోకి తీసుకువచ్చి త్వరగా ప్రారంభానికి సిద్ధం చేసేలా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం వేములవాడ పట్టణంలోని గుడి చెరువు బండ్ పార్క్ ను క్షేత్ర స్థాయిలో సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. నేమ్ బోర్డు, టాయిలెట్లు, ఎవెన్యూ ప్లాంటేషన్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పనులు పూర్తి చేసి త్వరలో ప్రారంభానికి సన్నాహాలు చేయాలని సూచించారు.

# తెలంగాణ రైతులపై కేంద్ర బిజెపి ప్రభుత్వం చిన్న చూపు చూస్తుంది.

- రాష్ట్రంలో ఒక వైపు ధాన్యం ఉత్పత్తి పెరుగుతుంటే కేంద్రం ధాన్యం సేకరణ లక్ష్యాన్ని కుదిస్తుంది.
- మంత్రి పొన్నం ప్రభాకర్.



**హుస్నాబాద్ జూన్ 03 (తెలంగాణ వాణి ఆర్.సి)**

తెలంగాణ రైతులు దేశంలోనే అత్యధికంగా ధాన్యం ఉత్పత్తి చేస్తుంటే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మాత్రం రాష్ట్ర రైతుల పట్ల వివక్ష చూపుతూ ధాన్యం సేకరణ లక్ష్యాలను కుదించడడం రదృష్టకరమని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాలనే సంకల్పంతో ప్రజా పాలన ప్రభుత్వం పనిచేస్తుంటే, కేంద్రం మాత్రం రైతులను నిరాశపరుస్తోందనీ తెలిపారు. 2025-26 రబీ (యాసంగి) సీజన్‌లో ఇప్పటివరకు 67.03 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి, రూ. 12,375 కోట్లను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశామని. 10 లక్షల మందికి పైగా రైతులులబ్ధిపొందారన్నారు. అకాల వర్షాల వల్ల తడిసిన 10,215 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కూడా రైతులు నష్టపోకుండా ప్రభుత్వమే కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించిందనీ గుర్తు చేశారు. ?రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో 8575 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులు కేంద్రాలకు తీసుకొచ్చే చివరి గింజ వరకు కొనుగోలు చేయడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందనీ కానీ కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం లేదని పేర్కొన్నారు. యాసంగిలో తెలంగాణలో 141 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తే , కేంద్రం కేవలం 52 లక్షల టన్నులు.. అంటే 37 శాతానికి పరిమితంచేసిందనితెలిపారు. మరోవైపు పంజాబ్‌కు 86 శాతం, ఛత్తీస్‌గఢ్‌కు 67 శాతం, హర్యానాకు 65 శాతం, ఒడిశాకు 52 శాతం సేకరణలక్ష్యాలు కేటాయించిన కేంద్రం, తెలంగాణకు మాత్రం కేవలం 37 శాతం మాత్రమే కేటాయించడం రాష్ట్రం పట్ల బీజేపీ చేస్తున్న వివక్షను ఎండగట్టారు. గత ప్రభుత్వం పదేళ్లలో ధాన్యం కొనుగోళ్లకు రూ. 1.35 లక్షల కోట్లు ఖర్చు చేయగా, ప్రజా ప్రభుత్వం కేవలం రెండేళ్లలోనే రూ. 84 వేల కోట్లను రైతుల కోసం ఖర్చు చేసి సగటున ఏడాదికి రూ. 42 వేల కోట్లను రైతుల కోసం వెచ్చించడం కాంగ్రెస్ ప్రభుత్వ రైతు సంక్షేమ నిబద్ధతకు నిదర్శనం అన్నారు. కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర ప్రకటించి చేతులు దులుపు కుంటోందని కొనుగోళ్ల బాధ్యత మొత్తం రాష్ట్రాలపై భారం మోపుతోందన్నారు. మొక్కజొన్నకు క్వింటాల్‌కు రూ. 2,400 చెల్లిస్తూ ఇప్పటికే రూ. 1172 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశామని , జొన్నలను క్వింటాల్‌కు రూ. 3699 చొప్పున కొనుగోలు చేసి రూ. 350 కోట్లను రైతులకు చెల్లిస్తే ఇందులో కేంద్రం ఒక్క రూపాయి కూడా ఇవ్వకపోవడందురదృష్టకరం అన్నారు. తెలంగాణ రైతుల ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వం ధాన్యం సీలింగ్‌ను వెంటనే ఎత్తివేయాలని రాష్ట్రంలో పండిన ధాన్యం లో కనీసం 70 శాతం కొనుగోలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుపై కేంద్రం, రాష్ట్ర బీజేపీ నేతల నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని, ఉత్తర తెలంగాణ రైతుల భవిష్యత్తుకు అత్యంత కీలకమైన తుమ్మిడిహెట్టి బ్యారేజీ అంశంపై ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకువెళ్తోందని, మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చల కోసం రాష్ట్ర ప్రభుత్వం పలుమార్లు లేఖలు రాసినా స్పందన లేదన్నారు. ఇటీవల మే 6 వ తేదీన నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మే 25 వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ కు లేఖలు రాసినా ఇప్పటి వరకు స్పందించలేదనీ తెలిపారు. తెలంగాణ ప్రయోజనాల కోసం రాష్ట్ర బీజేపీ నేతలు ఎందుకు మాట్లాడటం లేదనీ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. మహారాష్ట్రలో బీజేపీ ప్రభుత్వం అధికారం లో ఉండగా, తెలంగాణ బీజేపీ నాయకులు రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎందుకు ఒత్తిడి తేవడం లేదన్నారు. తెలంగాణ రైతులకు రావాల్సిన నీటి హక్కుల విషయంలో బీజేపీ మౌనంవీడాలని సూచించారు. ఉత్తర తెలంగాణ రైతుల ప్రయోజనాల కోసం 152 మీటర్ల ఎత్తుతోతుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణానికి మహా రాష్ట్రను ఒప్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని, రాష్ట్ర బీజేపీ నాయకులను డిమాండ్ చేశారు.

# గుడిసెలు లేని తెలంగాణ నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యం

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్, జూన్ : 03 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**



ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించే గ్రామ, వార్డుసభలను సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ విసి హాల్ నుండి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామా, వార్డు సభల నిర్వహణ, ఏర్పాట్లు, జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలుపై ఆయన జిల్లా, మండల స్థాయి అధికారులతో ఆయన గూగుల్ మీట్ ద్వారా సుదీర్ఘ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాపాలన- ప్రగతి ప్రణాలికలో భాగంగా రేపటి నుండి జూన్ 12 వరకు నిర్వహించ తలపెట్టిన 'గ్రామసభల'ను అధికారులు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో ఎలాంటి లోపాలు జరగకుండా చూడాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనల మేరకు గుడిసెలు లేని తెలంగాణ నిర్మాణానికి అధికారులు కృషి చేయాలన్నారు. అదేవిధంగా జనగణన, భూభారతి పనులను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. అలాగే, సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో లైఫ్ టైమ్ మెంబర్‌షిప్ తీసుకునేలా అధికారులు చొరవ చూపాలన్నారు. రాబోయే వర్షాలు, వరదల వల్ల ప్రాణ, ఆస్తి నష్టాలు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు రక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను అప్రమత్తం చేశారు. విద్యుత్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, విరిగిన విద్యుత్ స్తంభాలను, వేలాడుతున్న ప్రమాదకర విద్యుత్ తీగలను వెంటనే సరిచేయాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు. విద్యాశాఖకు సంబంధించి, పాఠశాలల పునఃప్రారంభోత్సవం సందర్భంగా బడిబాట' కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ గూగుల్ మీట్ సమావేశంలో ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్లు, జడ్పీ సీఈఓ రవి, డీఆర్‌డీఓ రవీందర్, ఆర్డీఓ జగదీశ్వర్ రావు, డీపీఓ రమేష్, మున్సిపల్ కమిషనర్, విద్యుత్ శాఖ ఎస్ఈ శేషరావు, జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, తదితర జిల్లా, మండల స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# చమురు మంటల్లో సామాన్యుడు

## పెట్రో రేషనింగే ఏకైక మార్గమా?

చమురు మంటలు చల్లారేలా లేవు. ఇప్పటికే వరుసగా నాలుగుసార్లు పెట్రో ధరలను పెంచేశారు. వాణిజ్య సిలిండర్ ధరలు అమాంతంగా పైకి ఎగబాకాయి. పెట్రో సంక్షోభం ఇంకెన్నాళ్లో తెలియదు. అంతర్జాతీయం గా ముడి చమురు ధరలు పెరగడంతో భారత్ లాంటి దేశాలకు గుదిబండగా మారింది. ధరల దాడి ఇప్పట్లో ఆగేలా లేదు. పొదుపు మంత్రం పాటించిన ప్రధాని మోడీ అన్నింటా విఫలం అవుతోంది. పొదుపు ప్రభుత్వంలో కానరావడం లేదు. ధరలను అదుపు చేసే చిత్తశుద్ధి కనిపించడం లేదు. పెట్రో ధరలతో అన్ని వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఉప్పులు, పప్పులు మొదలుకుని అన్నీ పెరుగుతున్నాయి. వంటనూనెల ధరలు సలసల కాగుతున్నాయి. వీటిపై సమీక్షించాల్సిన కేంద్రం మిన్నకుంది. పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగినా, వాటి డిమాండ్ తగ్గడం లేదు. ఎందుకంటే ప్రతి ఒక్కరికీ పెట్రో, డీజిల్, గ్యాస్ అనివార్యం అయ్యింది. పెట్రో ఉత్పత్తుల ధరలు పెరగడంతో వినియోగదారులు వేరే సరుకుల కొనుగోలు తగ్గించి పెట్రో ఉత్పత్తులను కొనుగోలు చేస్తారు. అందుచేత పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగి నప్పుడు వాటి డిమాండ్ తగ్గకపోగా ఇతర సరుకుల డిమాండ్ పడిపోతుంది. దాని ఫలితంగా ఆర్థిక వ్యవస్థ మాంద్యం దిశగా అడుగులు వేస్తుంది. చమురు ఉత్పత్తుల సరఫరా ఎంతగా తగ్గితే అంతగా వాటి ధరలు పెరుగుతాయి. తగ్గిపోయిన సరఫరాకు తగ్గట్టు వాటి డిమాండ్ తగ్గిపోవాలంటే అంత ఎక్కువగా వాటి ధరలు పెరగాలి. అప్పుడు ఆర్థిక వ్యవస్థ అంత తీవ్రంగా మాంద్యంలో కూరుకుపోతుంది. దీనిపై ఆర్‌బిఐ గానీ, కేంద్రం కానీ సమీక్షించి చర్యలకు ఉపక్రమించడం లేదు. పశ్చిమాసియాలో సాగుతున్న యుద్ధంతో ప్రపంచ ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 100 డాలర్ల మార్కు దాటేసింది. ప్రజలపైకి పెరిగిన చమురు భారాలను నెట్టడం అనివార్యంగా అనుసరిస్తున్నారు. ధరలు పెంయడం మినహా మిగతా చర్యలపై కేంద్రంలోని ఏ పాలకులు ఆలోచన చేయడం లేదు. దేశ ఆర్థిక వ్యవస్థ గురించి వారి అవగాహన రాహిత్యం ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవాలి. చమురు ధరలు పెరగడం అనేది దాని సరఫరా తగ్గినందువలన సంభవించేది కాదు. నిజానికి ఇప్పుడు ఒకవైపు యుద్ధం కొనసాగుతున్నా, చమురు నిల్వలు సరఫరాను కొనసాగించగల స్థాయిలోనే ఉన్నాయి. చమురు నిల్వలకు కొరత ఏర్పడబోతుందన్న అంచనాలతో ధరలు పెంచేస్తున్నారు. సరఫరా తగ్గడం, అంతర్ఆజతీయంగా బ్యారెల్ ధరలు పెరగడంతో ఆ భారం ప్రజలపై నెట్టేస్తున్నారు. వాస్తవానికి ఆర్థిక మాంద్యం వల్లే చమురు సరఫరాకు, డిమాండ్‌కు మధ్య సమతూకం ఏర్పడుతుంది. పెట్రో కొరత ఏర్పడినప్పుడు విచ్చలవిడి వినయోగాన్ని అదుపు చేయాలి. ప్రధానంగా సంపన్న వర్గాల వినియోగాన్ని నియంత్రించాలి. చమురు దిగుమతులు తగ్గినప్పుడు ఆ ప్రభావం వలన వినిమయం కూడా తగ్గిపోయి, ప్రత్యామ్నాయాల వైపు దృష్టి మళ్ళి దేశీయ ఉత్పత్తుల కోసం డిమాండ్ పెరుగుతుంది. దేశ ఆర్థిక వ్యవస్థ మీద ఈ విధానం ప్రభావం చూపుతుంది. ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు పెరిగినప్పుడు దేశీయంగా పెట్రో ఉత్పత్తుల ధరలను పెంచకపోతే ఆ పెట్రో ఉత్పత్తులను దేశీయంగా ఉత్పత్తి చేసేవారు. పంపిణీ చేసేవారు నష్టపోతారు. ఆ నష్టాన్ని ప్రభుత్వం సబ్సిడీ ద్వారా భరించవచ్చు. అప్పుడు చమురు దిగుమతులకు మనం డాలర్ల రూపంలో చెల్లించవలసినది 8 శాతం పెరుగుతుంది. పెట్రో ఉత్పత్తుల రేషనింగ్ ద్వారా సంపన్నుల వినిమయాన్ని అదుపు చేస్తే అప్పుడు వారి వినిమయం వేరే ఉత్పత్తులవైపు మరలుతుంది. ఉపాధి కూడా పెరగవచ్చు. అంతే కాదు, శ్రామిక ప్రజల కొనుగోలు శక్తి, జీవన ప్రమాణాలు పడిపోకుండా నిలబడతాయి. కేవలం సంపన్నుల వినిమయాన్ని మాత్రమే రేషనింగ్ ద్వారా అదుపు చేస్తే దానివల్లే పెట్రో వినిమయం అవసరమైన మోతాదు మేరకు తగ్గిపోతుందని కూడా చెప్పలేము. ఇది అందరికీ వర్తించాలి. ఇక్కడ మోడీ ప్రకటించిన పొదుపును అందరూ పాటించేలా తప్పనిసరి చేయాలి. పెట్రో ఉత్పత్తుల ధరలను పెంచడం గాని, తద్వారా కోట్లాదిమంది ప్రజల మీద భారాలను మోపడం కాని, దేశ ఆర్థిక వ్యవస్థలో మాంద్యం పెరగడానికి దోహదపడుతుంది. పెట్రో ఉత్పత్తుల ధరలు పెరగడంతో, తక్కిన ఉత్పత్తుల వినియోగం బాగా తగ్గిపోయింది. పైగా వినియోగదారులే పెట్రో ధరల పెంపు భారాన్ని కూడా భరించవలసి వచ్చింది. దాంతో సర్వత్రా ద్రవ్యోల్బణ పరిస్థితులు నెలకొన్నాయి. ఢిల్లీలో కాలుష్యాన్ని కంట్రోల్ చేయడానికి వాహనాలపై ఆంక్షలు విధించారు. ఇప్పుడు పెట్రోల్ కోసం కూడా ఇలా అంక్షలు విధించి ప్రజలను భాగస్వాములను చేయాలి. తగిన పద్ధతిలో కట్టుదిట్టంగా దానిని అమలు చేయడం సాధ్యమే. ఇలా చయడంతో పాటు, కాలర్ల అమ్మకాలనపైనా ఆంక్షలు విధించాలి. దీంతో పెట్రో ఆదాతో పాటు, కాలుష్యం కూడా తగ్గగలదు. ఎన్నో ప్రత్యమ్నాయ పద్ధతులను అధ్యయనం చేయాల్సి ఉంది. అప్పుడే ధరల భారాన్ని ప్రజలపై పడకుండా చూడవచ్చు. నిల్వలు కరిగిపోకుండా చేయవచ్చు.

# మరోసారి తీవ్రస్థాయికి ఉద్రిక్తతలు

- పశ్చిమ ఆసియాలో మళ్లీ యుద్ధ మేఘాలు
- కొలిక్కిరాని దౌత్యపరమైన ప్రయత్నాలు
- చర్చలు నిలిపేస్తున్నామని ఇరాన్ ప్రకటన
- 'హోర్ముజ్' జలసంధిని పూర్తిగా మూసివేత!



**న్యూఢిల్లీ, జూన్ 2:** పశ్చిమ ఆసియా (మిడిల్ ఈస్ట్)లో ఉద్రిక్తతలు మరోసారి తీవ్రస్థాయికి చేరుకున్నాయి. లేబనాన్‌లో ఇజ్రాయెల్ తన సైనిక చర్యలను మరింత విస్తృతం చేయడాన్ని నిరసిస్తూ.. అమెరికాతో మధ్యవర్తుల ద్వారా జరుగుతున్న దౌత్యపరమైన చర్చలను ఇరాన్ సోమవారం రద్దు చేసుకుంది. ఈ మేరకు ఇరాన్ అధికారిక వార్తా సంస్థ 'తస్నిమ్' ఒక ప్రకటన విడుదల చేసింది. పశ్చిమ ఆసియాలో యుద్ధాన్ని ముగించడానికి జరుగుతున్న దౌత్యపరమైన ప్రయత్నాలు పూర్తిగా స్తంభించిపోవడంతో ఇరాన్ చర్చల బృందం ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు సదరు వార్తా సంస్థ పేర్కొంది. ఈ చర్చల నిలిపివేతపై ఇరాన్ ప్రతినిధులు స్పందిస్తూ.. "లెబనాన్‌లో ఇజ్రాయెల్ నిరంతరం సాగిస్తున్న అకృత్యాల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నాం. కాల్పుల విరమణ ఒప్పందానికి లెబనాన్ అంశం ఒక ముఖ్యమైన ముందస్తు షరతు. కానీ ఇప్పుడు లెబనాన్‌తో సహా అన్ని రంగాలలోనూ ఈ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇజ్రాయెల్ ఉల్లంఘించింది. అందుకే మధ్యవర్తుల ద్వారా అమెరికాతో జరుపుతున్న చర్చలను, పత్రాల మార్పిడిని ఇరాన్ బృందం తాత్కాలికంగా నిలిపివేస్తోంది" అని తస్నిమ్ నివేదించింది. ఆక్రమిత ప్రాంతాల నుండి ఇజ్రాయెల్ దళాలు పూర్తిగా వెనక్కి వెళ్లాలని, అలాగే గాజా, లెబనాన్‌లలో సైనిక చర్యలను పూర్తిగా నిలిపివేయాలనే తమ డిమాండ్లు నెరవేరే వరకు అమెరికాతో దౌత్యపరమైన చర్చలను తిరిగి ప్రారంభించే ప్రసక్తే లేదని ఇరాన్ స్పష్టం చేసింది. ఈ నిర్ణయానికి కొద్దిసేపటి ముందే ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాక్చీ సోషల్ మీడియా వేదికగా అమెరికా, ఇజ్రాయెల్‌లను హెచ్చరించారు. లెబనాన్‌లో ఉద్రిక్తతలు పెంచడం అంటే.. అమెరికాతో కుదిరిన విస్తృత కాల్పుల విరమణ నిబంధనలను ఉల్లంఘించడమే అవుతుందని ఆయన స్పష్టం చేశారు. "ఇరాన్-అమెరికా మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం అనేది నిస్సందేహంగా లేబనాన్‌తో సహా అన్ని రంగాలకు వర్తిస్తుంది. ఏదైనా ఒక రంగంలో దీనిని ఉల్లంఘిస్తే, అది అన్ని వైపులా ఉల్లంఘించినట్లే అవుతుంది. దీనివల్ల వచ్చే పరిణామాలకు అమెరికా, ఇజ్రాయెల్ దేశాలే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుంది." అని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాక్చీ పేర్కొన్నారు. అమెరికాతో దౌత్య సంబంధాలు తెంచుకోవడంతో పాటు, ఇరాన్ తన కూటమి దేశాలతో కలిసి అంతర్జాతీయంగా అత్యంత కీలకమైన 'స్ట్రెయిట్ ఆఫ్ హోర్ముజ్'ను పూర్తిగా స్తంభించిపోయేలా చేయడానికి కార్యాచరణ సిద్ధం చేసినట్లు ప్రకటించింది. దీనితో పాటు ఎర్రసముద్రంలోని 'బాబ్ ఎల్ మండేబ్'జలసంధి లోనూ ఇతర వ్యూహాత్మక పంథాలను అస్త్రాలుగా మార్చి, ఇజ్రాయెల్ మరియు దానికి మద్దతు ఇస్తున్న దేశాలను ఆర్థికంగా, సైనికంగా 'శిక్షించాలని' ఇరాన్ కూటమి నిర్ణయించింది. గాజా, లేబనాన్‌లలో ఇజ్రాయెల్ క్రూరమైన ఆర్మీ ఆపరేషన్లను తక్షణమే ఆపాలని, లేదంటే ఈ ప్రతిఘటన మరింత తీవ్రంగా ఉంటుందని ఇరాన్ పట్టుబడుతోంది. ఈ పరిణామాల వల్ల అంతర్జాతీయ చమురు సరఫరాకు మరియు ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# భారత్‌లో ఎబోలా టెన్షన్

**ఒక కొత్త స్ట్రెయిన్ వేగంగా వ్యాప్తి**

**అప్రమత్తమైన భారత ప్రభుత్వం**




**న్యూఢిల్లీ, జూన్ 2:** కెంగో, ఉగాండా తదితర ఆఫ్రికా దేశాల్లో ఎబోలా వ్యాధి వేగంగా విస్తరిస్తున్న తరుణంలో భారత ప్రభుత్వం అప్రమత్తమైంది. ఎబోలాలోని అత్యంత ప్రమాదకరమైన 'బుండిబుగ్యో' స్ట్రెయిన్ వేగంగా వ్యాపిస్తుండటంతో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ తాజా గైడ్‌లైన్స్ జారీ చేసింది. ముఖ్యంగా డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఉగాండా, దక్షిణ సుడాన్ దేశాలకు అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు పెట్టుకోవద్దని భారతీయులను కోరినట్లు ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో అధికారిక ప్రకటన ద్వారా చెప్పింది. తాజా పరిస్థితులపై ప్రపంచ ఆరోగ్య సంస్థ తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది. మే 17, 2026న ఈ ఎబోలా వ్యాప్తిని 'పబ్లిక్ హెల్త్ ఎమర్జెన్సీ ఆఫ్ ఇంటర్నేషనల్ కన్సర్న్' గా ప్రకటించింది. అలాగే ఆఫ్రికా సీడీసీ సైతం దీనిని ఖండాంతర భద్రతా ముప్పుగా పరిగణించిందని 'ద హిందూ' పత్రిక తన నివేదికలో తెలిపింది. ఈ ప్రమాదకర పరిణామాలను దృష్టిలో ఉంచుకుని మే చివరి వారంలో కేంద్ర ప్రభుత్వం పటిష్ఠ చర్యలు చేపట్టింది. కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించి, విమానాశ్రయాల్లో పటిష్టమైన స్క్రీనింగ్, నిఘా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. దేశంలో ఇప్పటివరకు ఎబోలా (బుండిబుగ్యో స్ట్రెయిన్) కేసులు ఏవీ నమోదు కాలేదనీ, ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ముందస్తు జాగ్రత్తగా అన్ని అంతర్జాతీయ విమానాశ్రయాల్లో విదేశాల నుంచి వచ్చే ప్రయాణికులకు థర్మల్ స్క్రీనింగ్ తప్పనిసరి చేశారు. గత 21 రోజుల్లో ఎబోలా ప్రభావిత దేశాల నుంచి నేరుగా వచ్చిన వారు లేదా ఆ దేశాల మీదుగా ప్రయాణించి వచ్చిన వారు కచ్చితంగా స్వీయ నిర్బంధంలో ఉండాలని కేంద్ర ఆరోగ్య శాఖ గట్టిగా సూచించింది. ఒకవేళ ఆ ప్రయాణికులలో అకస్మాత్తుగా జ్వరం, తీవ్రమైన తలనొప్పి, కండరాల నొప్పి, వాంతులు, విరేచనాలు, లేదా శరీరంలో ఎక్కడినుంచైనా అకారణంగా రక్తస్రావం కావడం వంటి లక్షణాలు కనిపిస్తే తక్షణమే స్థానిక ఆరోగ్య అధికారులకు సమాచారం అందించాలి. సాయం కోసం వెంటనే కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ '1075' కు కాల్ చేయాలని విజ్ఞప్తి చేసింది. సకాలంలో వైద్య సహాయం పొందడం ద్వారా బాధితుల ప్రాణాలను కాపాడుకోవడమే కాకుండా, ఇతరులకు వ్యాధి సోకకుండా నిరోధించవచ్చని ది హిందూ రిపోర్ట్ చేసింది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కేంద్రం స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ పంపింది. ఆసుపత్రులలో ప్రత్యేక ఐసోలేషన్ వార్డులు, పరీక్షల కోసం ల్యాబొరేటరీలను ఎప్పుడూ సిద్ధంగా ఉంచాలని.. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ ), నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు అందాయి. విమానాశ్రయంలో ఎవరైనా అనుమానిత రోగులు గుర్తిస్తే వెంటనే వారిని ప్రత్యేక అంబులెన్సుల ద్వారా ఐసోలేషన్ సెంటర్లకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు.

# మరో రికార్డు దిశగా మోడీ

- 7 రోజుల్లో నెహ్రూ రికార్డుకు బ్రేక్
- వరుసగా అత్యధిక కాలం ప్రధానిగా కొత్త చరిత్ర
- జూన్ 10న ఎన్డీఏ ముఖ్యమంత్రుల సమావేశం
- చంద్రబాబు ప్రవేశపెట్టనున్న ప్రత్యేక తీర్మానం
- 9 వేల రోజుల పాలనా నాయకత్వానికి చేరువైన మోడీ

**న్యూఢిల్లీ, జూన్ 2:** ప్రధాని నరేంద్ర మోడీ మరో చారిత్రాత్మక మైలురాయికి చేరువయ్యారు. మరో ఏడు రోజుల్లో భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఉన్న వరుసగా అత్యధిక కాలం ప్రధానిగా పనిచేసిన రికార్డును అధిగమించనున్నారు. జూన్ 9 నాటికి మోడీ వరుసగా 4,398 రోజులు ప్రధానిగా కొనసాగి కొత్త రికార్డును నమోదు చేయనున్నారు. జవహర్‌లాల్ నెహ్రూ 1952 మే 13న తొలి లోక్‌సభ ఎన్నికల అనంతరం ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. ఆ తర్వాత 1964 మే 27 వరకు వరుసగా 4,397 రోజుల పాటు ప్రధానిగా కొనసాగారు. ఇప్పుడు అదే రికార్డును మోడీ అధిగమించబోతున్నారు. 2014 మే 26న ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన మోడీ, 2019లో రెండోసారి, 2024లో మూడోసారి వరుస విజయాలు సాధించి పదవిలో కొనసాగుతున్నారు. ఈ చారిత్రాత్మక సందర్భంగా జూన్ 10న ఎన్డీఏ ముఖ్యమంత్రులు, మిత్రపక్షాల నేతల సమావేశం నిర్వహించేందుకు కూటమి సిద్ధమవుతోంది. మోడీ నాయకత్వంలో దేశం సాధించిన పురోగతి, కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన కీలక కార్యక్రమాలను ప్రశంసిస్తూ ప్రత్యేక తీర్మానాన్ని ఆమోదించనున్నట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టనున్నారని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. ప్రధానిగా మోడీ ఇప్పటికే అనేక రికార్డులను సొంతం చేసుకున్నారు. అత్యధిక కాలం పదవిలో కొనసాగిన తొలి కాంగ్రెసేతర ప్రధానిగా చరిత్ర సృష్టించారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయ్ పేరిట ఉన్న 2,272 రోజుల రికార్డును కూడా గతంలోనే అధిగమించారు. అలాగే వరుసగా మూడు సాధారణ ఎన్నికల్లో విజయం సాధించిన తొలి కాంగ్రెసేతర ప్రధానిగా నిలిచారు. మోడీ రాజకీయ జీవితంలో మరో విశేషం కూడా ఉంది. 2001 అక్టోబర్ 7న గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆయన, 2014 మే వరకు ఆ పదవిలో కొనసాగారు. అనంతరం ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎన్నికైన ప్రభుత్వాలకు నిరంతరాయంగా నాయకత్వం వహిస్తూ సుమారు 9 వేల రోజుల పాలనా అనుభవాన్ని నమోదు చేశారు. దేశ రాజకీయ చరిత్రలో ఎన్నికైన ప్రభుత్వాలకు ఇంత సుదీర్ఘ కాలం నిరంతరాయంగా నాయకత్వం వహించిన నేతగా మోడీ కొత్త అధ్యాయాన్ని లిఖించబోతున్నారని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# సీబీఎస్ఈ అన్ స్క్రీన్ మార్కింగ్ వివాదం

**న్యూఢిల్లీ, జూన్ 2:** సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ఆన్-స్క్రీన్ మార్కింగ్ కు సంబంధించిన వివాదం మరింత ముదురుతోంది. కోఎంప్ట్ ఎడ్యుటెక్ సంస్థకు కాంట్రాక్ట్ కేటాయించిన విధానంపై సీబీఎస్ఈ నుంచి కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ పూర్తి నివేదిక కోరింది. ఈ వ్యవహారంలో అవకతవకలు జరిగాయని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కేంద్రం హెచ్చరించింది. కోఎంప్ట్ కు కాంట్రాక్టును కేటాయించేటప్పుడు అనుసరించిన విధానాలు, నిర్ణయం తీసుకునే పక్రియలో పాల్గొన్న అధికారులతో సహా, టెండర్ పక్రియకు సంబంధించిన పూర్తి వివరాలను అందించాలని సీబీఎస్ఈని మంత్రిత్వ శాఖ కోరింది. తొలిసారిగా అమలు చేసిన ఆన్-స్క్రీన్ మార్కింగ్ విధానంపై విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి వేల ఫిర్యాదులు వచ్చాయి. కొన్ని సమాధాన పత్రాలు సరిగా స్కాన్ కాకపోవడం, పేజీలు కనిపించకపోవడం, మార్కుల లెక్కల్లో పొరపాట్లు చోటుచేసుకున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తాయి. కొన్ని వేల జవాబు పత్రాలను తిరిగి మాన్యువల్‌గా మూల్యాంకనం చేయాల్సి వచ్చింది . వివాదం రాజకీయ రంగు కూడా పులుముకుంది. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు (అఃసూఇ బీ।నిట।స ఇనీనిబిసనీల।సబా). ఓఎస్ఎమ్ టెండర్ పక్రియలో మార్పులు చేసి కోఎంప్ట్‌కు అనుకూలంగా నిబంధనలను సడలించారని ఆరోపించారు. టెండర్ నిబంధనల్లో పలు మార్పులు జరిగాయని, దీంతో సంస్థకు అర్హత లభించిందని ఆయన పేర్కొన్నారు.



# పసుపు రంగు దుస్తుల్లో మెరిసిన తమన్నా

దక్షిణాది నుంచి బాలీవుడ్ వరకు తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న ప్రముఖ నటి తమన్నా భాటియా మరోసారి తన స్టైలిష్ లుక్‌తో అభిమానులను ఆకట్టుకుంది. ఇటీవల ఓ ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్న ఆమె పసుపు రంగు మాక్సీ దుస్తుల్లో కనిపించి అందరి దృష్టిని తనవైపు తిప్పుకుంది. సాధారణతకు, హుందాతనానికి ప్రాధాన్యత ఇస్తూ ఆమె ఎంచుకున్న ఈ దుస్తులు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా చర్చనీయాంశమయ్యాయి. లేత పసుపు రంగులో రూపొందిన ఈ దుస్తులు వేసవి కాలానికి అనువుగా ఉండటమే కాకుండా, తమన్నా వ్యక్తిత్వానికి మరింత అందాన్ని చేకూర్చాయి. భుజాలపై సున్నితంగా అమర్చిన పట్టీలు, శరీరాకృతికి సరిపోయే విధంగా రూపొందించిన పైభాగం, కిందికి వెళ్లే కొద్దీ అలల మాదిరిగా కనిపించే పొరలు ఈ దుస్తులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నడుస్తున్న సమయంలో దుస్తులు అందించే సహజమైన కదలిక ఆమె రూపానికి మరింత హుందాతనాన్ని జోడించింది. తన లుక్‌ను మరింత ఆకర్షణీయంగా మార్చేందుకు తమన్నా సాదాసీదా శైలినే ఎంచుకుంది. అతిగా అలంకరణలకు దూరంగా ఉంటూ, సున్నితమైన మేకప్‌తో సహజమైన అందాన్ని ప్రతిబింబించింది. అలాగే సాధారణ హెయిర్ స్టైల్‌తో తన మొత్తం రూపాన్ని సమతుల్యంగా మలిచింది. ఆమె ధరించిన ఆభరణాలు కూడా అధిక ఆడంబరానికి దూరంగా ఉండి, క్లాసిక్ శైలిని ప్రతిబింబించాయి. నటనతో పాటు వ్యాపార రంగంలోనూ తమన్నా విజయవంతంగా ముందుకు సాగుతోంది. 'తమన్నా ఫైన్ జ్యువెలరీ' పేరుతో ఆమె ప్రారంభించిన ఆభరణాల వ్యాపారం క్రమంగా విస్తరిస్తోంది. ప్రత్యేక డిజైన్లతో రూపొందించిన వజ్రాభరణాలను వివిధ కార్యక్రమాల్లో ధరించడం ద్వారా ఆమె తన బ్రాండ్‌కు మరింత గుర్తింపును తీసుకువస్తోంది. ఒక నటిగా కాకుండా, మహిళా వ్యాపారవేత్తగా కూడా ప్రతిభను చాటుకుంటోంది. సినిమాల విషయానికి వస్తే, తమన్నా ప్రస్తుతం పలు ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులతో బిజీగా ఉంది. విభిన్న కథాంశాలతో కూడిన చిత్రాలను ఎంపిక చేసుకుంటూ తన నటనా ప్రయాణాన్ని కొనసాగిస్తోంది. వాణిజ్య చిత్రాలతో పాటు కొత్త తరహా పాత్రలను కూడా స్వీకరిస్తూ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఫ్యాషన్, వ్యాపారం, నటన అనే మూడు రంగాల్లోనూ సమానంగా రాణిస్తూ తమన్నా తనకంటూ ప్రత్యేక గుర్తింపును ఏర్పరుచుకుంది. ప్రతి సందర్భంలోనూ తన అభిరుచి, ఆత్మవిశ్వాసం, హుందాతనాన్ని ప్రతిబింబిస్తూ ఆమె యువతకు స్ఫూర్తిగా నిలుస్తోంది. సామాజిక మాధ్యమాల్లో ఆమె తాజా చిత్రాలకు అభిమానుల నుంచి విశేష స్పందన లభిస్తుండగా, ఆమె స్టైల్ మరియు వ్యక్తిత్వంపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

# 'మస్సా మస్సా' సందడి

**'పెద్ది'పై అంచనాలు మరింత పెంచిన శక్తివంతమైన పాట!**




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా, దర్శకుడు బుచ్చిబాబు సానా రూపొందించిన ప్రతిష్ఠాత్మక పాన్ ఇండియా చిత్రం 'పెద్ది' విడుదలకు సిద్ధమైంది. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా చిత్రబృందం విడుదల చేసిన 'మస్సా మస్సా' పూర్తి వీడియో పాట అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. విడుదలైన కొద్ది గంటల్లోనే ఈ పాట సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా చర్చనీయాంశమైంది. ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ స్వరాలు సమకూర్చగా, అనంత శ్రీరామ్ సాహిత్యం అందించారు. విశాల్ మిశ్రా ఆలపించిన ఈ పాటలో గ్రామీణ వాతావరణం, కుస్తీ పోటీలు, కఠిన సాధన, లక్ష్యసాధన కోసం కథానాయకుడు చేసే పోరాటాన్ని ప్రభావవంతంగా ఆవిష్కరించారు. ఈ పాటలో రామ్ చరణ్ చూపించిన శారీరక మార్పు, కుస్తీ కోసం చేసిన కఠోర శ్రమ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. శక్తివంతమైన హావభావాలు, గ్రామీణ యువకుడి రూపంలో కనిపించిన తీరు అభిమానుల్లో మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. సాధారణ యువకుడు జీవితంలోని సవాళ్లను అధిగమించి తన లక్ష్యాన్ని చేరుకునే ప్రయాణాన్ని ఈ పాట ప్రతిబింబిస్తోంది. దర్శకుడు బుచ్చిబాబు సానా ఈ చిత్రాన్ని కేవలం క్రీడా నేపథ్య కథగా కాకుండా భావోద్వేగాలు, ప్రేరణాత్మక అంశాలతో కూడిన చిత్రంగా తెరకెక్కించినట్లు ఇప్పటికే వెల్లడించారు. తాజాగా విడుదలైన ఈ పాట కూడా అదే విషయాన్ని స్పష్టం చేస్తోంది. చిత్రంలో కథానాయకుడి పాత్ర ఎంత బలంగా ఉండబోతోందో ఈ పాట ద్వారా మరోసారి అర్థమవుతోంది. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుండగా, శివరాజ్‌కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతం చిత్రానికి ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. జూన్ 4న విడుదల కానున్న 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో చూడాలని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం విడుదలైన 'మస్సా మస్సా' పాట మాత్రం చిత్రంపై అంచనాలను మరో స్థాయికి తీసుకెళ్లింది.



# మ్యాజికల్ మే అంటూ త్రిష పోస్ట్..

స్టార్ హీరోయిన్ త్రిష తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఫొటోలు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. తనకు ఎంతో ఇష్టమైన 'మ్యాజికల్ మే' నెల జ్ఞాపకాలను, ఫొటోలను అభిమానులతో పంచుకున్నారు. "40 ఏళ్ల వయసులో 25 ఏళ్ల అమ్మాయిలా కనిపించడం గొప్ప కాదు.. 20 ఏళ్ల వయసులో ఉన్న యువతులు 40 ఏళ్ల ప్రాయాన్ని చూసి భయపడకుండా, ఆ వయసు కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూసేలా చేయడమే నా లక్ష్యం" అనే వ్యాఖ్యను కూడా జత చేశారు. దీంతో అది చూసిన వారంతా విజయ్ సీఎం అవ్వడంతో మ్యాజికల్ మే అని క్యాప్షన్ పెట్టారని చర్చించుకుంటున్నారు. వీరి రిలేషన్‌పై ఈ పోస్ట్‌తో హింట్ ఇచ్చారని అంటున్నారు.



# బోయపాటి, వెంకటేష్ కాంబోలో కొత్త సినిమా!



దర్శకుడు బోయపాటి శ్రీను, వెంకటేష్‌తో కలిసి కొత్త సినిమా చేయనున్నట్లు తెలుస్తోంది. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'తులసి' సినిమా సూపర్ హిట్ అయింది. ప్రస్తుతం వెంకటేష్ త్రివిక్రమ్, అనిల్ రావిపూడి దర్శకత్వంలో సినిమాలు చేస్తున్నారు. ఆ సినిమాలు పూర్తయిన తర్వాత బోయపాటితో సినిమాపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. బోయపాటి శ్రీను తన కెరీర్‌లో భారీ విజయాన్ని సాధించి, తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకోవాల్సిన అవసరం ఉంది.

# తాప్సీ అందాల హవా..

**సోషల్ మీడియాలో మళ్లీ సందడి**

తెలుగు చిత్రసీమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుని, అనంతరం హిందీ చిత్ర పరిశ్రమలో అగ్ర కథానాయికగా ఎదిగిన తాప్సీ పన్ను మరోసారి వార్తల్లో నిలిచింది. అందం, అభినయం, విభిన్న పాత్రల ఎంపికతో ప్రేక్షకుల అభిమానాన్ని సొంతం చేసుకున్న ఈ నటి ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో తన తాజా చిత్రాలతో ఆకట్టుకుంటోంది. 2010లో విడుదలైన 'ఝుమ్మంది నాదం' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన తాప్సీ తొలి సినిమాతోనే మంచి గుర్తింపు పొందింది. సహజమైన నటన, ఆకర్షణీయమైన వ్యక్తిత్వంతో యువతలో ప్రత్యేక అభిమాన వర్గాన్ని ఏర్పరుచుకుంది. ఆ తర్వాత 'మిస్టర్ పర్‌ఫెక్ట్', 'గుండెల్లో గోదారి', 'సాహసం', 'ఆనందో బ్రహ్మ' వంటి చిత్రాల్లో నటించి తన ప్రతిభను చాటుకుంది. తెలుగు చిత్రాల్లో వరుస అవకాశాలు వచ్చినప్పటికీ, తాప్సీ తన కెరీర్‌ను మరింత విస్తరించాలనే లక్ష్యంతో హిందీ చిత్రసీమలోకి అడుగుపెట్టింది. అక్కడ కూడా తక్కువ కాలంలోనే తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించింది. వాణిజ్య చిత్రాలతో పాటు కథానాయిక ప్రాధాన్యమున్న చిత్రాలను ఎంపిక చేసుకుంటూ నటిగా తన ప్రత్యేకతను నిరూపించుకుంది. 'పింక్', 'బేబీ', 'ది ఘాజీ అటాక్', 'నామ్ షబానా', 'ముల్క్', 'బద్లా', 'మిషన్ మంగళ్', 'తప్పడ్', 'సాండ్ కీ ఆంఖ్', 'హసీన్ దిల్‌రుబా', 'డుంకీ' వంటి విజయవంతమైన చిత్రాల్లో నటించి విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ముఖ్యంగా మహిళా ప్రధాన కథాంశాలతో రూపొందిన చిత్రాల్లో ఆమె నటనకు విశేష ఆదరణ లభించింది. ప్రస్తుతం కూడా తాప్సీ చేతిలో పలు భారీ చిత్రాలు ఉన్నట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. ఒకవైపు అగ్ర హీరోల సరసన నటిస్తూనే, మరోవైపు మహిళా కేంద్రిత కథలను ప్రోత్సహిస్తూ తన సినీ ప్రయాణాన్ని కొనసాగిస్తోంది. సినిమాలతో పాటు సామాజిక మాధ్యమాల్లోనూ తాప్సీ చురుకుగా ఉంటుంది. షూటింగ్ విరామ సమయంలో విదేశీ పర్యటనలు చేస్తూ, అక్కడి అందమైన ప్రదేశాల్లో దిగిన చిత్రాలు, వీడియోలను అభిమానులతో పంచుకుంటోంది. ఆమె పంచుకునే ప్రతి ఫొటో నెట్టింట వైరల్‌గా మారుతోంది. ఇటీవల ఆమె పంచుకున్న తాజా చిత్రాలు కూడా అభిమానులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సొగసైన దుస్తుల్లో స్టైలిష్‌గా కనిపించిన తాప్సీ, తన ప్రత్యేకమైన చిరునవ్వుతో మరోసారి అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ చిత్రాలపై అభిమానులు ప్రశంసల వర్షం కురిపిస్తూ, ఆమె అందం రోజురోజుకీ మరింత పెరుగుతోందని వ్యాఖ్యానిస్తున్నారు. విభిన్న పాత్రలు, బలమైన కథల ఎంపిక, అద్భుతమైన నటనతో భారతీయ చిత్రసీమలో ప్రత్యేక గుర్తింపు పొందిన తాప్సీ పన్ను, భవిష్యత్తులో మరిన్ని విజయాలను సొంతం చేసుకునే అవకాశాలు మెండుగా ఉన్నాయని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



# దీపికాకు జాన్వీ స్ట్రాంగ్ కౌంటర్?

సినిమా పరిశ్రమలో ప్రస్తుతం అత్యంత చర్చనీయమైన అంశాల్లో వర్క్ కల్చర్ ఒకటి. ముఖ్యంగా బాలీవుడ్, టాలీవుడ్ ఇండస్ట్రీల్లో పని గంటలు, షూటింగ్ విధానం, ఆర్టిస్టులపై ఉండే ఒత్తిడి వంటి అంశాలపై తరుచు చర్చ జరుగుతునే ఉంటుంది. అయితే, ఈ చర్చకు కేంద్రబిందువుగా నిలిచింది బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె. స్పిరిట్, కల్కి 2 వంటి భారీ ప్రాజెక్ట్‌ల నుంచి ఆమె తప్పుకున్నారనే వార్తలు వచ్చిన తర్వాత.. పని గంటల వివాదం ఇండస్ట్రీ మొత్తం చర్చనీయంగా మారుతుంది.దీపికా పదుకొణె రోజుకు పరిమిత గంటలే పని చేయాలనే నిబంధన పెట్టారని, షూటింగ్ షెడ్యూల్స్ విషయంలో కొన్ని అభిప్రాయ భేదాలు తలెత్తాయని అప్పట్లో ప్రచారం జరిగింది. ఆ తర్వాత సోషల్ మీడియాలో టాలీవుడ్ వర్క్ కల్చర్‌పై రకరకాల కథనాలు వెలువడ్డాయి. ముఖ్యంగా టాలీవుడ్ లో రోజుకు 12 నుంచి 14 గంటల పాటు షూటింగ్‌లు జరుగుతాయని, ఆర్టిస్టులపై భారీ ఒత్తిడి ఉంటుందని కొందరు వ్యాఖ్యానించారు. అయితే, ఈ వివాదంపై తాజాగా బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ చేసిన వ్యాఖ్యలు కొత్త మలుపు తిప్పాయి.'దేవర' సినిమాతో టాలీవుడ్‌లో అడుగుపెట్టిన జాన్వీ కపూర్, ప్రస్తుతం రామ్ చరణ్ సరసన 'పెద్ది' సినిమాలో నటిస్తోంది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఆమె టాలీవుడ్‌లో తనకు ఎదురైన అనుభవాలను పంచుకుంది. తెలుగు సినిమా సెట్స్‌లో సమయపాలనకు చాలా ప్రాధాన్యత ఇస్తారని, పనిగంటలను చాలా క్రమబద్ధంగా ప్లాన్ చేస్తారని ఆమె వెల్లడించింది. నటీనటులతో పాటు టెక్నీషియన్ల సంక్షేమాన్ని కూడా ఇక్కడ ఎంతో గౌరవిస్తారని పేర్కొంది. జాన్వీ మాటల్లో చెప్పాలంటే.. టాలీవుడ్‌లో లంచ్ బ్రేక్ అనేది కేవలం పేరుకే ఉండదట. ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా భోజనం చేసి, కాసేపు విశ్రాంతి తీసుకునేలా ప్రత్యేక సమయం కేటాయిస్తారట. ఆ తర్వాత మళ్లీ షూటింగ్‌లో పాల్గొనడం వల్ల పనితీరు మరింత మెరుగ్గా ఉంటుందని ఆమె అభిప్రాయపడింది. అంతేకాకుండా దేవర, పెద్ది సినిమాల షూటింగ్ సమయంలో తాను రోజుకు 9 గంటలకు మించి ఎప్పుడూ పని చేయలేదని స్పష్టం చేసింది.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com